తీన్మార్
తెలుగు దినపత్రిక

# మహిళా రైతులదే కీలక పాత్ర

ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకై, హరిత హారం కోసం పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం ఆదివాసీ మహిళలు సాగు చేస్తున్న వ్యవసాయ భూముల్ని తీసుకొనే విధానం మానుకోవాలి. ఆదివాసీ ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టంలో భాగంగా భూమి మీద వ్యక్తిగత ఉమ్మడి హక్కులను గుర్తిస్తూ మహిళల జీవనాధార హక్కులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రాజెక్టుల నిర్మాణంలో పెద్ద పరిశ్రమల నిర్మాణములో భూమిని కోల్పోయిన ఆదివాసీ మహిళా రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి జీవనోపాధి కల్పించాలి. మహిళా రైతులకు సహకార సంఘాలుగా ఏర్పడాలి. సహకార మార్కెటింగ్ ఏర్పరచి సుస్థిర వ్యవసాయం వైపు మహిళా రైతులను ప్రోతాహించాలి.

దేశాభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిసున్నది. వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వ్యవసాయం ప్రజల జీవన విధానం. వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తి. 2011 ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం దేశ స్థూల దేశీయ ఉత్పత్తిలో 18% వ్యవసాయ రంగం నుండి వస్తున్నది. తాజా గణాంకాల ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 84% మంది మహిళలు జీవనాధారం కోసం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో 33 శాతం రైతులు కాగా 47% మంది రైతు కూలీలుగా పని చేస్తున్నారు. 2009లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం 94% మహిళా కూలీలు ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాల ఉత్పత్తిలో పని చేస్తున్నారు. 3.72. శాతం మంది పండ్లు, గింజలు, పానీయాలు, మసాలా దినుసుల పంటల ఉత్పత్తిలో పని చేస్తున్నారు. దుక్కి దున్నడం, విత్తనాలు నాటడం, కోతకోయడం, కుప్పలు ఎత్తడం, కలుపు వేయడం మొన్నగు వ్యవసాయ పనుల్లో మహిళలు ఎక్కువ శాతం పని చేస్తున్నారు. దేశ జనాభాలో సగ భాగం వున్న మహిళలు వ్యవసాయ రంగంలో మూడో వంతు భాగస్వామ్యం కలిగి వున్నప్పటికీ మహిళలను రైతులుగా అంగీకరించడం లేదు. 2010- 12 వ్యవసాయ జనాభా లెక్కల ప్రకారం దేశంలో మొత్తం సాగులో వున్న భూమిలో మహిళా రైతులు సాగు చేస్తున్న భూమి 13%, తెలంగాణలో 34% భూములను మహిళలు సాగు చేస్తున్నారు. వ్యవసాయ కూలీలలో 57 శాతం మహిళలు వున్నారు. భారత దేశంలో 74% గ్రామీణ మహిళా శ్రామికులు వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. మహిళా రైతులు పురుషులతో సమానంగా పని చేసినప్పటికీ వారిని రైతులుగా పరిగణించడం లేదు. మహిళలకు చట్టపరంగా సమాన 'ఆస్తి హక్కు' వుంది. కానీ ఎక్కడా ఆచరణకు నోచుకోకపోవడం వల్ల మహిళా రైతులు తమ హక్కులను అనుభవించడం లేదు. విధానపరమైన చర్చల్లో గాని, కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో గాని మహిళా రైతులు భాగస్వామ్యం కావడం లేదు. వ్యవసాయానికి పెట్టుబడి ప్రధాన సమస్య. మహిళా రైతులకు సంస్థాగత రుణాలు లభించడం లేదు. వీరికి ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వ అనాచరణ పథకాల ప్రకటనల వల్ల రుణాలు సకాలంలో అందక వడ్డీ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకుని చెల్లించలేని స్థితిలో చాలా మంది మహిళా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మార్కెట్‌లో సౌకర్యాలు లేక, గిట్టుబాటు ధర లభించక తక్కువ ధరలకే తమ ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. మార్కెట్‌లో ఆపద అమ్మకాలు ఎక్కువ జరుగుతున్నాయి. మహిళా రైతులకు మార్కెట్ యార్డుల్లో విశ్రాంతి గదులు, టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. శ్రమ దోపిడీ ఒక వైపు, మరో వైపు మహిళా రైతుల ఆత్మహత్యలు దేశంలో చోటు చేసుకున్నాయి. గత మూడేళ్లలో దేశ వ్యాప్తంగా జరిగిన మహిళా రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానంలో వున్నది. ఆత్మహత్యలకు పాల్పడినవారిలో సన్నకారు, చిన్నకారు రైతులే ఎక్కువగా ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకుందామని మార్కెట్‌కు వెళ్ళితే అనేక సాకులు చెప్పి ధాన్యాన్ని కొనకపోవడం మార్కెట్లో ఆహార ధాన్యాల భద్రత, రక్షణ నిలువ చేసుకునే సౌకర్యాలు లేక వర్షాలకు తడిసి ముక్క పట్టడం వల్ల తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి దాపురించింది. భూమి యాజమాన్యం హక్కులు ఒకరి పేరు మీద వున్నా హక్కులను మరొకరి పేరు మీద నమోదు చేస్తున్నారు. దీని వల్ల భూమి వున్నా భూమి మీద పట్టాలేక ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆర్థిక పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. మహిళా రైతులకు పట్టాలు ఇవ్వడం లేదు. భూమి చూపెట్టకపోవడం, వీరికి ఇచ్చిన భూమి హక్కులు సాగుకు అనుకూలంగా ఉండకపోవడం వల్ల చాలా మంది మహిళా రైతులు వ్యవసాయం మాను కుంటున్నారు. మహిళా రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు భూమికి సంబంధించిన రికార్డుల కాలంలో పురుషులతో పాటు వారి భార్య పేరు తప్పని సరి చేర్చాలి. మహిళల పేరు మీద వున్న భూములు విస్తీర్ణం, కమతాల సంఖ్య గుర్తించిన ప్రత్యేక సమాచారం పట్ల మహిళా రైతులకు అవగాహన లేదు. భూమికి సంబంధించిన రెవిన్యూ చట్టాల పట్ల అవగాహన కలిగించాలి.నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీల ఆగడాలను అరికట్టాలి. మహిళా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మహిళా రైతులకు అధునాతన వ్యవసాయ పని ముట్లను అందించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వారి శ్రామిక సామర్థ్యాన్ని పెంచి, వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంపొందించే కార్యాచరణకు పూనుకోవాలి.

మహిళా రైతుల సంక్షేమ చర్యలు

1) ప్రభుత్వం మహిళలను రైతులుగా పరిగణించాలి. ప్రభుత్వం మహిళా రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయడానికి స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన మహిళా రైతు బ్యాంకు ను ఏర్పాటు చెయ్యాలి. 2) వ్యవసాయ విధానాల రూపకల్పనలో మహిళా రైతులకు భాగస్వామ్యం కలిగించాలి. ఉద్యాన వనాల పెంపకంలో మహిళా రైతులకు, మహిళా రైతు కూలీలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వం మహిళా రైతులకు, కూలీలకు ఉచిత వైద్య, ఉచిత ఆరోగ్య బీమా సహాయం అందించాలి. 3) న్యాయ సాధికార సంస్థ మహిళా రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించి భూమి హక్కులు, రెవెన్యూ హక్కులుపై అవగాహన చైతన్యం కలిగించి మానవ హక్కుల రక్షణ అనువైన వాతావరణం ఏర్పరచాలి. 4) సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధానాన్ని, కనీస వేతనాలు పొందే అవకాశం మహిళా రైతులకు, రైతు కూలీలకు కల్పించాలి. 5) ప్రభుత్వం స్త్రీ, పురుషులకు సమాన ఓటు హక్కు కల్పించినట్లే మహిళా రైతులకు, రైతు కూలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. 6) మహిళా రైతుల పేరు మీద జరిగిన భూపంపిణీ మొక్కుబడిగా జరిగింది.


# ఉపాధి హామీతో ప్రభుత్వ సొమ్ము వృధా

**- సామాజిక తనిఖీలో నిజాలు బట్టబయలు**
**- పలు గ్రామాలలో పనుల కొలతలతో తేడాలు**
**- పని చేయకుండానే డబ్బులు చెల్లింపులు**
**- పల్లివాడ బీపీఎం ను తొలగించాలని డిమాండ్ చేస్తూ తీర్మాణం**
**- మరణించి సంవత్సరం గడిచిన మస్టర్ లో ప్రత్యక్షమైన పేరు**
**- రికార్డులు సరైన నిర్వహణ లేదని తనిఖీ బృందం వెల్లడి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీలలో తేదీ 01-05-2022 నుండి 31-03బి2023 వరకు మొత్తం 407 పనులకు గాను కూలీలకు వేతనాలుగా రూ.2,32,71,403/- మరియు మెటీరియల్ కు గాను రూ.19,97,800/- మొత్తం 2,52,70,203/- రూపాయలు ఖర్చు చేశారు. మండలంలో 02-12-2023 నుండి 13-12-2023 వరకు అన్ని గ్రామాలలో మూడు విడుతలుగా తనిఖీలు నిర్వహించి, గ్రామాలలో గ్రామ సభల అనంతరం తేదీ: 14-12-2023 రోజు రామన్నపేట ఎంపిడిఓ కార్యాలయం నందు ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో చాలా గ్రామాలలో రికార్డులు సరిగ్గా నిర్వహించడం లేదని తనిఖీ బృందాలు గుర్తించాయి. చాలా గ్రామాలలో ప్రణాళిక సరిగ్గా లేకుండానే రొడ్డులకి ఇరువైపుల చెట్టు పెట్టీ ఉపయోగం లేకుండా తొలగించారని, ఆలా చేయడం వల్ల ప్రభుత్వం సొమ్ము వృధా అయినట్లు వెల్లడించారు. ఈ రికార్డు పీరియడ్ లో మండల మొత్తంగా చూసుకుంటే కేవలం ఒక 40 శాతం వరకు మాత్రమే మొక్కలు బతికి ఉన్నట్లు మిగిలిన మొక్కలు పని ప్రదేశంలో లేవని, మొక్కలు పెట్టి సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ప్రభుత్వ సొమ్ము వృదా చేశారని వెల్లడించారు.







## మరణించిన వ్యక్తి పేరు మస్టర్ లో ప్రత్యక్షం


శోభనాద్రిపురం గ్రామంలో చిత్రకంటి నర్సమ్మ భర్త నర్సయ్య అనే కూలీ 2021 జూన్ 19 రోజు మరణించగా, సంవత్సరం తర్వాత వేరు వేరు పని ప్రదేశాలలో తేదీ:08-04-2022 నుండి 15-06-2022 వరకు రెండు వారాలలో 8 రోజులు పనిచేసినట్లు రూ.703/- రూపాయల పేమెంట్ చెల్లించినట్లు తనిఖీలో బయటపడింది. పల్లివాడ గ్రామానికి సంబంధించి సింగపంగా నందిని పని చేయకుండానే రూ.12825/- రూపాయలు పేమెంట్ చేసినట్లు తెలిపారు విషయంలో గ్రూప్లో కూలీలను కూడా ఆమె పని చేయలేదని తెలిపారని ప్రజావేదికలో వెల్లడించారు.



## కొలతలలో తేడాలు

బోగారం గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లేటువంటి రోడ్డు పనిలో కొలతల పుస్తకం నందు 2000 మీటర్లు పొడవు రికార్డు చేయగా తనిఖీ బృందం వారు కొలతలు తీయగా 1500 మీటర్ల పొడవు మాత్రమే వచ్చినట్టు 500 మీటర్ల పొడవు అదనంగా రికార్డు చేసి డబ్బులు చెల్లించినట్లు పేర్కొన్నారు. దుబ్బాక గ్రామంలో కంపోస్ట్ షెడ్ కు సంబంధించి పని చేయకుండానే ఎంబి రికార్డ్ చేసి రూ.3178/- రూపాయలు పేమెంట్ చేసినట్లు గుర్తించారు. దానికి సంబంధించి పని ప్రదేశం నందు పని జరిగేటువంటి సమయంలో ఉండే ఫోటో కూడా జత చేయలేదని ప్రజా వేదికలో వెల్లడించారు. ఈ పనిని క్వాలిటీ కంట్రోల్ వారికి రిఫర్ చేస్తూ ఆదేశిం చారు.





## పల్లివాడ బిపిఎం ను తొలగించాలని తీర్మాణం

పల్లివాడ గ్రామపంచాయతీలో పోస్టల్ శాఖ సంబంధించి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ను అయినటువంటి కంచోజు ప్రభాకరాచారి ని తొలగించాలని గ్రామసభలు తీర్మానించినట్లు తెలియజేశారు అతను కూలీలకు వేతనాలు చెల్లింపులు జాప్యం చేస్తున్నట్లు వేతనాల సరిగా ఇవ్వడం లేదని కూలీలు తీసుకునే వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు తనిఖీ బృందం వారికి వెల్లడించగా గ్రామసభలో తొలగింపునకు తీర్మానించినట్లు తెలిపారు.

## వైట్నర్ తో టాంపరింగ్

రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీలో రెండు మస్టర్లలో పది మంది పేర్లు వైట్నర్ తో దిద్ది, టాంపరింగ్ చేసి, సంతకాలు చేసినట్టు తనిఖీ బృందం వారు గుర్తించారు. కక్కినేని గ్రామానికి సంబంధించి టిఏ హరికృష్ణ కొలతల పుస్తకంలో తప్పుగా గుణించడం వల్ల రూ.1883/- రూపాయిలు అదనంగా చెల్లించినట్లు గుర్తించారు. పల్లివాడ గ్రామంలో పనిచేసేటువంటి మాస్టర్ లలో సంతకాలు లేకుండానే రూ.2032/- రూపాయలు పేమెంట్ చేసినట్టు వెల్లడించారు. బోగారం గ్రామంలో పనిచేసిన కొన్ని మాస్టారులలో కూలీల సంతకాలు లేకుండానే పేమెంట్ చేసినట్లు గుర్తించారు. లక్ష్మాపురం గ్రామంలో పని కొరకు డిమాండ్, పని వద్దని నో డిమాండ్ తీసుకోవడం లేదని తనిఖీ బృందం వారు వెల్లడించారు. పుస్తకంలో కూలీల రైతుల సంతకాలు తీసుకోవడం లేదన్నారు. దుబ్బాక గ్రామానికి సంబంధించి రూ.39,159/- రూపాయలకు సంబంధించిన పనులు చేసినటువంటి మస్టర్లు తనిఖీ బృందానికి ఇవ్వలేదని వెల్లడించారు. కోమ్మాయి గూడెం గ్రామంలో ఒక రైతు కూరగాయల పందిరి పనిలో సొంత డబ్బులతో పని చేసుకున్న కూడా మెటీరియల్ సంబంధించి డబ్బులు రాలేదని తనిఖీ బృందం వారికి తెలుపగా, కారణం టిఏ ఎంబి రికార్డ్ చేయకపోవడం వల్ల రూ.70000/- రూపాయలు రావాల్సిన డబ్బులు ఆగిపోయినట్లు తనిఖీ బృందం వారు వెల్లడించారు. తుమ్మలగూడెం, లక్ష్మాపురం, కొత్తగూడెం, ఉత్తటూరు, రామన్నపేట, దుబ్బాక, పల్లివాడ తో పాటు వివిధ గ్రామంలో జాబ్ కార్డులు అప్డేషన్ చేయడం లేదని, కూలీలకు పే స్లిప్ లు పంపిణి చేయడం లేదని తెలిపారు. కొన్ని గ్రామాలకు సంబంధించి పని దగ్గర మాస్టర్లలో కాలు నిర్వహించడం లేదని తెలిపారు. కొన్ని గ్రామాలకు సంబంధించి కలలో ఈసీ చెక్ మేజర్మెంట్ చేయలేదని గుర్తించారు. ఈ సామాజిక తనిఖీ లో ఎపివో కి రూ.1000/-, టిఏ లకి రూ.2893/-, పంచాయితీ కార్యదర్శులకు రూ.1291/-, ఇంజనీర్ కన్సల్టెంట్ కు రూ.1422/-,రూపాయలు మొత్తం రూ.6606/- రూపాయలు రికవరీ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మిజగన్మోహన్, ప్రెసిడింగ్ ఆఫీసర్ క్లస్టర్ ఎపిడి శ్యామల, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి చండీరాణి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్యనాథ్, ఎంపిడిఓ జి. జలేందర్ రెడ్డి, సోషల్ ఆడిట్ స్టేట్ టీమ్ మానిటర్ అంజీద్ అలీ, స్టేట్ రిసోర్స్ పర్సన్ రజిత, ఎపిఒ వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయితీల కార్యద ర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా విత్తే విధానంపై రైతులకు శిక్షణ

**- శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఏడిఏ విజయచంద్ర**



పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని రైతు వేదికలో గ్రాంట్ త్రాంటన్ అనే ఎన్జీవో వారి సహకారంతో నేరుగా విత్తే వరి విధానంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి వేయదలచిన రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించడం శ్రేయస్కరమని సూచించారు. ఈ విధానం ద్వారా నారుపెంచే పని లేనందున పంటకాలం 20 రోజులు ముందుకు వస్తుందని నాటు పెట్టే పని లేనందున కూలీల కొరతను అధిగమించవచ్చని, అంతేకాకుండా పెట్టుబడిలో ఎకరానికి రూ.7000 నుండి రూ.8000/- రూపాయల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కావున రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు డబ్ల్యూ జి యల్ -1246 వరి చిరు సంచులను అందజేశారు. అనంతరం నేరుగా వేసే వరి విధానాన్ని గత కొన్ని సంవత్సరాలుగా అవలంబిస్తున్నటువంటి రైతులు ఎడవల్లి రమణారెడ్డి, శీలం వెంకన్న, బానోతు రవి నాయక్ మొదలైన రైతులు వారి అనుభవాలను మిగతా రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, కూసుమంచి మండల 8 క్లస్టర్ల వ్యవసాయ అధికారులు, గ్రాంట్ త్రాంటన్ సంస్థ రామానుజం, హర్ష, రేష్మ, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు



**- రవీందర్ దత్తు తహసిల్దార్**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు అని అబ్దుల్లాపూర్ మెట్ మండలం తహశీల్దార్ రవీందర్ దత్తు అన్నారు. గురువారం రోజున అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరేల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని, ఇధి ప్రభుత్వ భూమి అని బోర్డ్ పెట్టినా దర్జాగా కబ్జా చేసిన అక్రమ నిర్మాణాలు చేసిన గోడల్ని, సీసీ రోడ్డును రెవెన్యూ అధికారులు కూల్చివేసారు. మరొకసారి కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనీ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# గుంట తీసింది ఎవరు పూడ్చేది ఎవరు



నేరేడుచర్ల, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలి నుండి అటు రామాపురం రోడ్డు ఇటు మున్సిపాలిటీ రోడ్డు కు వెళ్లే దారి రోడ్డుకు అడ్డంగా గుంట తీశారు. గుంట దేనికి తీశారో తెలియదు కానీ పూడ్చడం మాత్రం మర్చి పోయారు. ఈ గుంట వల్ల రోజు వాహనదారులకు ప్రమాద కరంగా మారుతుంది ఈ గుంట వల్ల నేడు ముగ్గురు ప్రమాదాన్ని గురయ్యారు. ఈ రోడ్డు గుండా రోజు మున్సిపల్ అధికారులు నాయకులు ప్రయాణిస్తున్నా వాళ్ళు చూసి కూడా గుంత పూడ్చడానికి సమయం దొరకడం లేదు ఇది మరింత ప్రమాదానికి గురికాకముందే అధికారులు స్పందించి గుంటను పూడ్చలని కోరారు.

# మిర్యాలగూడ నుండి గుండెబోయిన గూడెం కు బస్సు సౌకర్యం కల్పించాలి

**- డిపో మేనేజర్ కి విజ్ఞప్తి**
**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాలకవీడు కండగట్ల అనంత ప్రకాష్**

పాలకవీడు, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): మిర్యాలగూడ ఆర్టీసీ డిపో వారు మిర్యాలగూడ నుండి గుండెబోయిన గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. పాలకవీడు మండల కేంద్రం అయినప్పటికీ మండలంలోని గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం నేరేడుచర్ల మిర్యాలగూడ వెళ్తుంటారని వారికి బస్సు సౌకర్యలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను రద్దు చేసిందని ఆయన అన్నారు. గత 20 సంవత్సరాల క్రితం పోలిస్తే అప్పుడే బస్సు సౌకర్యాలు బాగా ఉన్నాయని పాలకీడు మండలంలోని గుండెబోయిన గూడెం జాన్పాడు దర్గా వరకు సూర్యాపేట డిపో మిర్యాలగూడ డిపో వారు బస్సులు నడిపారని ఇప్పుడు ఎత్తివేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం హర్షినియమని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగపడాలంటే మిర్యాలగూడ నుండి గుండెబోయిన గూడెం మూడు ట్రిప్పులు బస్సు నడపాలని అదే విధంగా జాన్పాడు దర్గాకు బస్సులు నడపాలని సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే పాలకీడు మండల వాసులకి ఇబ్బందిగా ఉందని సూర్యాపేట డిపో నుండి కూడా జాన్పాడు దర్గాకు బస్సులు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు గ్రామీణ ప్రాంత ప్రజలు మహాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకోవడానికి బస్సు సౌకర్యం కల్పిస్తే మంచిగా ఉంటుందని ఆయన అన్నారు. ఇదే క్రమంలో మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆటో కార్మికులు నష్టపోతున్నందున వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు చూపించాలని ఆయన కోరారు.



# గ్రామపంచాయతీ కారోబార్ & బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

హన్మకొండ, డిసెంబర్14(తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా గ్రామపంచాయితీ కారోబార్ & బిల్ కలెక్టర్ల ఉద్యోగుల జిల్లా సమావేశం పబ్లిక్ గార్డెన్ హనుమకొండ లో ఏర్పాటుచేసి నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చాతల్ల సదానందం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వంగా రవీందర్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యలో ఈక్రింద తెలిపిన వారిని ఏక్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన జిల్లా కమిటి సభ్యుల వివరములు**

1. జిల్లా అధ్యక్షులు: తగరం శివ (హాసన్ పర్తి)
2. జిల్లా ప్రధాన కార్యదర్శి: కుమ్మరి నగేష్ (కమలాపూర్)
3. జిల్లా గౌరవ అధ్యక్షులు: గుడెల్లి లక్ష్మణ్ కుమార్ (ఎల్కతుర్తి)
4. జిల్లా ఉపాధ్యక్షులు:వెనుకమూరి ఆనంద రావు (పరకాల)
5. జిల్లా కోశాధికారి:పోరెడ్డి మల్లారెడ్డి (ఆత్మకూరు)
6. జిల్లా కార్యదర్శి:నల్ల చిరంజీవి(దామెర)

**జిల్లా కార్యవర్గ సభ్యులు**







1. చల్లా మహేందర్ రెడ్డి (ధర్మసాగర్)
2. నీలం కుమార్ (భీమదేవరపల్లి)
3. పర్శ భాస్కర్ (నడికుడ)
4. మ్యాక వెంకటేష్ (వెలేరు)
5. మేరుగు నిరంజన్(ఐనవోలు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మామీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన ప్రభుత్వంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అలాగే మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు యజ్ఞ నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కె నాయుడు, చాతల్ల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వంగా రవీందర్ రాష్ట్ర కార్యదర్శి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ఫార్మా సిటీ రద్దు ప్రకటన హర్షణీయం

**– మాజీ ఎంపీపీ రాచర్ల వేంకటేశ్వర్లు**



యాచారం, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): ఫార్మా రద్దు చేయడం హర్షించదగ్గ విషయమని యాచారం మండలం, మాజి ఎంపీపీ రాచర్ల వేంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యాచారం, కందుకూర్, కడ్తాల మండల ప్రజలు ఎప్పటికి రునపడి ఉంటారని రాచర్ల వేంకటేశ్వర్లు పేర్కోన్నారు. గురువారం యాచారం మండలం కేంద్రం లో వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోరుతూ రైతుల పక్షాన నిలబడి కాలుష్య నియంత్రణ కోసం ఫార్మా సిటీ రద్దు ప్రకటన హర్షణీయం అని కృతజ్ఞతలు తెలిపారు. బావి తరాలకు శాపంగా మారే కంపెనీలను రద్దు చేయడం వ్యవసాయం, కాలుష్య రహిత కంపనీలను ఎర్పాటు చెయ్యాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నారనీ, చేస్తారని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆద్యర్యం లో అన్నీ రంగాల్లో అభివృద్ధి జరుగుతందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఏళ్ళ కాలం ఋణ పడి ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఫార్మాసిటీ రద్దు చేసిన తర్వాత కూడా మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి అప్పటి ప్రభుత్వం ఫార్మసిటీకి కట్టుబడి ఉన్నది అని చెప్పడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ప్రభుత్వం సేకరించిన భూములలో మెగాటౌన్షిప్లను ఏర్పాటు చేస్తూ, అక్కడి వరకు మెట్రో రైలు విస్తరింప చేస్తామనడం హర్షించదగ్గ విషయం అన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**– ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్( టిల్లు)**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 (తీన్మార్ న్యూస్): మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఆటో డ్రైవర్లు తమకు తగినంత ప్యాసింజర్లు దొరకకా,రోడ్ల మీద పడతా మేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని, ఊర్లల్లో వ్యవసాయ పనులు తగ్గి పోవడం వల్ల పట్టణాలకు వలస వచ్చి రేకుల షెడ్లలో జీవనం సాగిస్తూ, కిరాయి ఆటోలను నడుపుతూ పొట్ట గడుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ గా పనిచేసి, వాళ్ల కుటుంబాన్ని వాళ్ల పిల్లలను పోషిస్తూ బతికే వాళ్లను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన మోసానికి ఆటో డ్రైవర్ కుటుంబాలు తినడానికి తిండి లేక, ఇంటి కిరాయి, స్కూల్ ఫీజులకు చాలా ఇబ్బందిగా ఏడుస్తూ బతుకుతున్నారు అని అన్నారు. వెంటనే ఆటో డ్రైవర్ ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏదో రకంగా ఉపాధి కల్పించి, డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వాలని కోరారు. ఇవ్వనిచో ఆటో డ్రైవర్లు అందరు కలిసి ప్రతిరోజు ధర్నాలు రాస్తా రోకో చేయడం జరుగు తుంది అని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్(టిల్లు) అన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాలు బోధనా సామర్థ్యాలను పెంచుతాయి

**– కూసుమంచి మండల నోడల్ ఆఫీసర్ రాయల వీరస్వామి**



పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 14 (తీన్మార్ న్యూస్): స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులలో బోధనా సామర్థ్యాలను పెంపొంది స్తాయని కూసుమంచి మండల నోడల్ ఆఫీసర్ రాయల వీరస్వామి అన్నారు. గురువారం కూసుమంచి, మల్లేపల్లి కాంప్లెక్స్ సమావేశాలకు హాజరై మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాలలో నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన అందించి విద్యాభివృద్ధి సాధించాలని కోరారు. తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా పద్ధతులను, బోధనో పకరణాలను తయారు చేసుకుని ప్రదర్శనగా ఉంచాలన్నారు. నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచు కోవడానికి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొం దించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలన్నారు. ఉపాధ్యాయు లంతా బాధ్యతగా, అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 80 మంది ఉపాధ్యాయులు, జీళ్ల చెర్వు, మల్లేపల్లి, నాయకన్ గూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాస రావు, పీవీఎస్ ఆర్ మూర్తి, రవీందర్ రెడ్డి, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీలు టీ.శ్రీదేవి, ఉపేందర్, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎస్కె జాఫర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం విజయవంతం చేయండి

**– జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రాములు**



రామన్నపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కట్ట మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రాములు మాట్లాడుతూ నూతనంగా భాద్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయులకు మంచి పిఆర్సీ ప్రకటించాలని, 2004 నుండి నియమకమైన ఉద్యోగ ఉపాధ్యాయులు పాలిట శాపంగా మారిన సీపీయస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి జిల్లా కేంద్రం లో ఈ నెల 17న ఆదివారం రోజు మధ్యాహ్నం 1.00గంటకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. కావున ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్, నాయకులు స్వామి, నర్సింహా, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో వనపర్తి జిల్లా క్రీడాకారుల ప్రతిభ



పెబ్బేరు, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ స్థాయిటార్గెట్ బాల్ పోటీల్లో పెబ్బేరు మండలం వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారులు నేపాల్ రాజధాని ఖాట్మండు లో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన అంతర్జాతీయ సాయి టార్గెట్ బాల్ పోటీల్లో భారత జట్టులో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 మంది చోటు దక్కింది వీరిలో తెలంగాణ నుండి 9 మందికి పాల్గొన్న వారిలో వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారుల అవకాశం లభించింది. సీనియర్ విభాగం కి చెందిన వంశీకి బంగారు పతకం సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో సింధు పూజ బంగారు పతకం సాధించారు. జూనియర్ బాలురు విభాగంలో లోకేష్ మరియు గౌతమ్ రజత పథకం కైవసం చేసుకున్నారు. మొదటి స్థానం సాధించిన భారత జట్టుకు సీల్డ్‌తో పాటు బంగారు మెడల్స్ నా అందజేసిన క్రీడాకారులు మాట్లాడుతూ నాకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడానికి కృషి చేసిన తెలంగాణ టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రేవంత్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ అభినందించారు. జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పథకాల సాధించడం పట్ల వనపర్తి జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉమా శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ సాయి టార్గెట్ బాల్ పోటీల్లో బెస్ట్ షూటర్ అవార్డ్స్ సీనియర్ విభాగంలో వంశీకి బెస్ట్ షూటర్ అవార్డు లభించింది మరియు జూనియర్ బాలికల విభాగంలో పూజకి బెస్ట్ షూటర్ అవార్డు లభించింది. అసోసియేషన్ అధ్యక్షులు వి నరసింహా మరియు ఈ వెంకటేష్ అభినందించారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై అవిశ్వాస తీర్మానం





నేరేడుచర్ల, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెడుతు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ వాజిద్ కు 10 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన ప్రతిని ఆయన కార్యాలయం లో అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు

1 వార్డు : కొణతం చిన్న వెంకటరెడ్డి
2 వార్డు :రణపంగా నాగయ్య
5 వార్డు: అలక సరిత
8 వార్డ్ కౌన్సిలర్ సిపిఎం సభ్యురాలు: కొదమగుండ్ల సరిత.
9వ వార్డు: బానోతు లలిత.
10 వార్డు : నూకల సుగుణమ్మ.
11 వార్డు : బచ్చుల కూరి ప్రకాష్.
12 వార్డు: బైరెడ్డి జితేందర్ రెడ్డి.
14 వార్డు: వేమూరినాగమణి.
15 వార్డు: కుంకు సులోచన.

నేరేడుచర్ల మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లను జిల్లా కలెక్టర్ ఆఫీస్ సూర్యాపేటకు తరలి వెళ్లి అవిశ్వాస తీర్మానం పెట్టారు. అనంతరం నేరేడుచర్ల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు ను కలిసి అవిశ్వాన తీర్మానం పత్రాన్ని అందజేసిన కౌన్సిలర్లు మరియు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతంచిన్న వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, సీనియర్ నాయకుడు భూక్య గోపాల్ రణపంగా నాగయ్య, మచ్చ శీను కోటేశ్వర రావు, నాగేష్ సత్యనారాయణ, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను భక్షిస్తున్న ధరణి....!

**– చర్చించుకొని పరిష్కరించుకునే వాటికి సైతం హత్యలు**



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 14 (తీన్మార్ న్యూస్): భూ తగాదాల్లో యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన రాజన్న సిరిసిల్లహా జిల్లాలోని తంగళ్ళపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన ధ్యాగ కనుకయ్య ఎల్లవ్వల సంతానం ధ్యాగా రాకేష్ (24) చదువుకొని తండ్రికి పొలం పనులలో చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. రాకేష్ కు వరుసకు అన్న అయ్యే ధ్యాగ తిరుపతికి చాలా రోజులుగా ఓ భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. గురువారం పొలం పనులు చేస్తున్న రాకేష్ పై తిరుపతి తలపై గొడ్డలితో బలంగా కొట్టడంతో తలకి తీవ్ర గాయాల య్యాయి. అనంతరం నిందితుడు ఘటన స్థలం నుంచి పరారయ్యాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో రాకేష్ మృతి చెందాడు. చాలాకాలం నుంచి ఇరువురి మధ్య భూ తగాదాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈరోజు ఉదయం పొలం దగ్గర రాకేష్ కోసం మాటువేసి ఉండి పథకం ప్రకారం హత్యచేసి అక్కడినుండి పరారీ అయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

# మాజీ సర్పంచ్ బాలయ్య కు ఘన నివాళులు



రాజాపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో రాజాపేట మాజీ సర్పంచ్ బిజెపి రాష్ట్ర నాయకులు బిళ్ళకుదురు బాలయ్య సంస్కరణ సభ కార్యక్రమం గురువారం మండల బిజెపి అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు పిట్టల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల మౌనం పాటించి బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన పార్టీకి చేసిన సేవల గురించి కొనియాడారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర, నమిలే సర్పంచ్ మేకల మమతా రమేష్, బీజేవైఎం మండల నాయకులు శేఖర్ రెడ్డి, కోయ మధు, బిజెపి మండల నాయకులు శీలం పాపిరెడ్డి, ఎల్లమ్మ రాంరెడ్డి, నవీన్ రెడ్డి, భగవాన్ రెడ్డి, బొంగు నర్సింలు, సిగుళ్ల బీరప్ప, బిజెపి రాజపేట పట్టణ అధ్యక్షులు వినోద్, పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు, జెనే సిద్ధులు, కొనే విజయ్, సంగం మధు, ఎక్కలాదేవి, శ్రీహరి, మాధవులు, సిద్ధులు, మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సిపీఆర్ఓ ను కలిసి ఘనంగా సన్మానించిన వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిపి ఆర్ఓగా నియమితులైన సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ గురువారం ఆయనను హైదరాబాద్ లోని సచివాలయంలో కలిసి శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుండి జర్నలిస్టు గా విధులు నిర్వర్తించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూ నేడు సిఎం సిపిఆర్ఓగా బాధ్యతలు చేపట్టడం గొప్ప విషయమని అభి వర్ణించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధి రోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట సిరిగిరి విద్యా సాగర్, పలుగుల నరేందర్,కోట సురేష్, బండారి శ్రీను, నల్ల బాలకృష్ణ, తదితరులున్నారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సీనియర్ న్యాయవాది



### - పెంట రమేష్ దంపతులు

రాజాపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): రాజాపేట కు చెందిన సీనియర్ న్యాయవాది పెంట రమేష్ సుజాత దంపతులు గురువారం తమ వివాహ దినోత్సవ సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు, పెద్దలు, యువకులు వారికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి



### - శుభాకాంక్షలు తెలిపిన సాయి కుమార్ గౌడ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పాలేరు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి, గెలుపొంది మంత్రివర్గంలో చోటు దక్కిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి గా సచి వాలయంలోని తన చాంబర్ లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అతనితో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కూనురి సాయికుమార్ గౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో కార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి



### - తహశీల్దార్ కి వినతి పత్రం

నేరేడుచర్ల, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళల ఉచిత బస్ ప్రయాణం వలన ఆటో కార్మికుల బతుకులు బజార్ పడ్డాయని కార్మిక యూనియన్స్ మరియు పార్టీల అఖిలపక్ష సభ్యులు ఎమ్మార్వో ఆఫీస్ ఎమ్మార్వో సైదులు కి వినతిపత్రం అందజేసి ఆటో కార్మికులు ప్రభుత్వంఆదుకోవాలని నెలవారి, జీవన ఉపాధి ప్రమాద బీమా పోలీస్ వారిచే వేధింపులు లేకుండా మా కుటుంబాలని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి, టిడిపి లీడర్ పాల్వాయి రమేష్, సంజీవరెడ్డి, శ్రవణ్, శాంతయ్య, షరీఫ్, నాగుల్ మీరా, ఎస్కే సైదా, వంశీ, జానయ్య, రవి, వేణు, నరేష్, ఉప్పలయ్య, గోపి, కుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రాజాపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): ఇటీవలే రాజాపేట మండలం, బేగంపేట గ్రామానికి చెందిన పులి వీరాంజనేయులు అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ గ్రామ యువకులు తమవంతు సహాయంగా రూ. 8,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు గౌడెల్లి రాజేష్ గౌడ్, మంత్రాలు సుమన్, చిగుర్ల గణేష్, గౌర వినయ్, దేవనపల్లి గణేష్, గడ్డమీది మహేష్, జక్కుల రమేష్, భోగ దినేష్, పంబ నరేష్, యెల్లోజీ చంద్రకాంత్లు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుకున్నారు. గురువారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో అలేరు నియోజకవర్గ శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ప్రొటెం స్పీకర్ గా ఉన్న అక్బరుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన మూడవ అసెంబ్లీ స్పీకర్ గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ కు మారుపేరుగా ఎన్ఎస్ యూ ఐ,యూత్ నాయకుడిగా, ఎమ్మెల్యే మంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగి గురువారం అసెంబ్లీ స్పీకర్ గా నియామకం కావడం శుభ దినం అని తెలిపి గడ్డం ప్రసాద్ కుమార్ కి అభినందనలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలల పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లావేళలా ఉండాలని కోరారు. తల్లి సోనియా గాంధీ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల కోసం పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలియజేసారు. మా సమస్యలను అసెంబ్లీ లో చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బడుగు బలహీన వర్గం నుండి ఈస్థాయి కి చేరుకున్నందుకు ఏకగ్రీవంగా ఎన్ను కున్నందుకు అధికార, ప్రతిపక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడే

### - జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు



రాజపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా రథసారథి పివి.శ్యామ్ సుందర్ విచ్చేసి పత్రిక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని యాదగిరిగుట్ట కొలనుపాక రాజాపేట గడికోట బోనగిరి కోట కలుపుతూ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని శ్యామ్ సుందర్ తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు పక్కనపెట్టి మొదలు పేద ప్రజలు అందరికీ కూడా రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, పిట్టల అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాయతి బాల్ రెడ్డి, శీలం పాప రెడ్డి, స్థానిక ఎంపిటిసి దాచుపల్లి రాజు, బెడిద కృష్ణ, సత్యనారాయణ, పాల చైర్మన్, గాండ్ల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు ఎర్రగోగుల వినోద్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం



తుర్కపల్లి, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య ఎన్నికైన తరువాత తొలి సారి యాదాద్రి కి వచ్చిన సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ దత్తాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం యాదగిరిగుట్టలో నీ బీర్ల ఐలయ్య నివాసంలో కలిసి శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో రూ.50,000/- వేల ఓట్ల భారీ మెజారిటీతో ఐలన్నను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీనర్గాల నేత అయిన బీర్ల ఐలయ్య కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేశం, వార్డు సభ్యులు జెరిపోతుల చంద్రయ్య, గుంటి మల్లేశ్ యాదవ్, దాన బోయిన నర్సమ్మ బొందయ్య, పాల సంఘం చైర్మెన్ జిట్టా కిషన్ యాదవ్, నాయకులు దేవరుప్పుల బాలయ్య, ఐలయ్య, దానబోయిన మల్లేశం, నవీన్, కర్నాకర్, నరేష్, ప్రవీణ్, గొప్ప కొండల్ రెడ్డి, గాజే మల్లేశ్, ఏర్రోజు బిక్షపతి చారి, మాతయ్య, తదితరులున్నారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం

### - నగదు, బంగారం చోరీ
### - వ్యక్తిపై అనుమానం..... విచారించగా నిజం ఒప్పుకున్న వైనం
### - కేసు నమోదు... రిమాండ్ కి తరలింపు




రామన్నపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన మండలంలోని జనంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన మెడబోయిన సైదులు తండ్రి ఎల్లయ్య వారం రోజుల క్రితం ధాన్యం అమ్మిన డబ్బులు రూ.99000/- రూపాయలు రాగా వాటిని తన ఇంటిలో బిరువాలో పెట్టినట్లు, రోజువారీగా ఈ నెల 13 నా ఉదయం తన భార్యతో కలసి తన వ్యవసాయ బావి దగ్గరకు వెళ్ళారు. ఇంటికి తాళం వేసి కీని దర్వాజ పై ఉంచి వెళ్ళేపోగా ఈరోజు ఉదయం అట్టి డబ్బులు అవసరం ఉండి చూసుకోగా బిరువాలో బంగారం వస్తువులు మరికొంత డబ్బులు ఉండి ధాన్యం అమ్మిన డబ్బులు రూ.99000/- కనిపించలేదు. దొంగతనం జరిగిందని అనుమానంతో నిన్న మధ్యాహ్నం సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటిలో కి వచ్చి డబ్బులను తీసుకొని వెళ్ళి ఉంటారని అనుకోని, గ్రామానికి చెందిన నడిగోటి నరేశ్ పై అనుమానం ఉన్నదని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదు పై అతనిని విచారించగా అతను తన నేరాన్ని ఒప్పుకున్నందున అతనీ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

# చిరంజీవి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్):మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, సామాజిక తనిఖీ మాజీ ఎస్ఆర్పి వంగాల చిరంజీవి దశదినకర్మ కార్యక్రమానికి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిరంజీవి మృతి బాధాకరమని తన సేవలు చిరస్మరణీయమని మృతుని కుటుం బాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బజ్జూరి అశోక్ స్థానిక ఎంపీపీ బస్వ సావిత్రి - మల్లేశం, జెడ్పిటిసి పల్లా సుందర్ రాంరెడ్డి, మండల బిఆర్ఎస్ మండల నాయకులు వంగాల యాకయ్య, వంగాల కృష్ణ, దౌపాటి పరశు రాములు ఎడెల్లి కృష్ణ, సామాజిక తనిఖీ బృందం ఎస్టిఏం అజయ్ కుమార్, మాజీ ఎస్ఆర్పీలు బొజ్జ శ్రీను, చంద్రయ్య, మాజీ డిఆర్పిలు వి.నాగేష్, ఏషమల శ్రీను, చింత రవి, వంగాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపముఖ్యమంత్రి,పలువురు మంత్రులకు యాదాద్రి ప్రసాదం అందజేసిన ఇంజ నరేష్



రాజాపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు గురువారం రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఇంజ నరేష్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేసి ప్రత్యేక కండువాతో సత్కరించారు. వారికి కేటాయించబడిన సెక్రటేరియట్ ఛాంబర్ లో పూజా కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇంజ నరేష్ హాజరై వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# 16 న రామన్నపేటలో విద్యుత్ గ్రీవెన్స్ డే

రామన్నపేట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): విద్యుత్ వినియోగదారుల సమస్యలపై రామన్నపేట పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 16 వ తేదీ రోజున సీజీ ఆర్ఎఫ్ (కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు రామన్నపేట ఏడీఈ సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వినియోగ దారులు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకురావాలని చెప్పారు. 16 వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించ నున్నట్లు చెప్పారు. రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ మండలాల విద్యుత్ వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అసెంబ్లీ స్పీకర్ కు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన బీర్ల



యాదగిరిగుట్ట, డిసెంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టినగడ్డం ప్రసాద్ కుమార్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మంత్రుల తో కలిసి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పోగొట్టుకున్న బ్రేస్ లైట్ భక్తునికి అందజేత



యాదగిరిగుట్ట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి గురువారం వచ్చిన హయత్ నగర్ కి చెందిన సాయి దుర్గ కుమార్ దర్శన అనంతరం బయటకు వెళ్తున్న దారిలో తన చేతికి గల సుమారు రూ. 1,50,000/- రెండున్నర తులాల బ్రాస్లెట్ పోగొట్టుకోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ మమత ఎస్పీఎఫ్ జమిందార్ రామకృష్ణ అట్టి బ్రాస్లెట్ ను గమనించి మైకులో భక్తులను తెలియజేసారు. వారి యొక్క వివరాలు తెలుసుకొని అట్టి బ్రాస్లెట్ ను డిఇఓ భాస్కర్ శర్మ, ఏఈఓ శ్రవణ్ కుమార్, డ్యూటీ ఆఫీసర్ రాజయ్య ఆధ్వర్యంలో అందజేసారు. ఈ సందర్భంగా సదరు భక్తుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఫేక్ ఐడి కార్డుల పంపిణీని ప్రజలు నమ్మొద్దు

**– ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్**



అంబర్‌పేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు సంక్షేమ పథకాల పైన అసత్య ప్రచారాలను నమ్మవద్దని కావాలని మీసేవ సెంటర్ దగ్గర దళారులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఖండిస్తున్నామని ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ పీసీసీ కార్య దర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ఆమె మాట్లాడుతూ ఫేక్ ఐడి కార్డుల పేరిట ప్రజలను మోసం చేస్తూ, ఒక కార్డుకి రూ.100ల నుండి రూ.500 వరకు వసూలు చేస్తున్నారని, ఇలాంటి ఫేక్ ఐడి కార్డులు తీసుకోమని మీ వద్దకు ఎవరైనా వచ్చినా, వారినిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అదేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్త లు ఇలాంటి వాటి పైన దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట ఇన్స్పెక్టర్ అశోక్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు జాంగిర్ ,మైనార్టీ సెల్ అఫ్జల్ ఖాన్, ఎన్ఎస్‌సిఐ సిటీ వైస్ ప్రెసిడెంట్ మణికాంత్ గౌడ్, వీరన్న నాయక్ ,మహమ్మద్ జాకీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ముఠాలపై ప్రత్యేక దృష్టి

**– మహిళల భద్రతకు పెద్దపీట సీపీ కొత్తకోట శ్రీనివాస్**

**– హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరణ**



సిటీబ్యూరో: హైదరాబాద్ నూతన సీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బంజారా హిల్స్‌లోని సీసీసీలో హైదరాబాద్ సీపీగా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా సీపీ మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. నగరంలో డ్రగ్స్ ముఠాపై ప్రత్యేక నిఘా వేస్తామని తెలిపారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ మూలాలుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. పబ్స్, రెస్టారెంట్లు, ఫామ్‌హౌస్ యజమానులు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. డ్రగ్స్ ముఠాల ఆగడాలను అరికడ్తామ ని, వారిని ప్రోత్సహించే వారిపై సైతం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ అని, శాంతి భద్రతలను ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అధికారులు, మీడియా, సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుం టూ ముందుకెళ్తానని స్పష్టం చేశారు.

కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నేపథ్యం

ఆగస్టు 5, 1965లో మహ బూబ్‌నగర్ కొత్త కోటలో ఆయన జన్మించారు. ఎం.ఏ, ఎల్ఎల్‌బీ చేశారు. సెప్టెంబర్ 9, 1994లో ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. అదనపు డీజీపీగా ఎదిగారు. మొదటి పోస్టింగ్ నిజా మాబాద్ జిల్లా బోదన్‌లో ఏఎస్పీగా పనిచేశారు. మెదక్‌జిల్లా కామారెడ్డీ స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2002 వరకు నెల్లూర్ డీసీపీగా పనిచేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ డీసీపీగా, 2004లో వరంగల్ ఎస్పీగా పనిచేశారు. ఆ తర్వాత ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా, హైదరాబాద్ రేంజ్ డీఐజీగా, అడిషనల్ డైరెక్టర్ ఏసీబీలో పని చేశారు. వైజాగ్‌లో హౌండి పార్టుమెంట్‌లో స్పెషల్ సెక్రెటరీగా పనిచేశారు. ఆపరేషన్ గ్రేహౌండ్స్, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, అక్టోపస్‌తో పాటు వివిధ హొదాల్లో పనిచేశారు. 2023 జనవరి నుంచి ఈ నెల వరకు అడిష నల్ డీజీపీగా ఉన్నారు. ఐఐఎం, అహ్మదాబాద్ లో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కోర్స్ పూర్తి చేశారు. మిడ్–కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ (ఐపీఎస్ అధికారులకు ఇచ్చే ట్రైనింగ్)ను కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, యూకేలో కోర్సు పూర్తి చేశారు. యాంటీ టెర్రరిజం అసిస్టెన్స్ (ఏటీఏ) కోర్సును హంగేరీలో పూర్తి చేశారు. ఇండియన్ పోలీస్ మెడల్– 2010లో అందుకున్నారు. విశిష్ట సేవకు రాష్ట్రపతి పోలీస్ పథకాన్ని 2019లో, 2023లో సేవా పథకాన్ని అందుకున్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులకు నష్టం

**– ఆటో డ్రైవర్లు ఆవేదన**



మిరుదొడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంతో తమ పొట్టకొట్టే విధంగా ఉందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడంతో ప్రయాణికులు పూర్తిస్థాయిలో బస్సులలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే డ్రైవర్ల పరిస్థితి మరీ దయనీయంగా మారిందన్నారు. కొద్దిరో జులుగా డీజిల్ డబ్బులు కూడా రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆటో డ్రై వర్లకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళ నలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాలమలు, నాగరాజు, మహేందర్, మహేశ్, హరీశ్, శంకర్ రాజు, కిరణ్, కుమార్, బాబు, కిరణ్ పాల్గొన్నారు.

దుబ్బాక రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కోసం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఆటో డ్రైవర్లంతా రోడ్డుపై పడ్డారని, దీంతో కుటుంబ పోషణతో పాటు ఫైనాన్సుల్లో తెచ్చిన అప్పులు చెల్లించలేని పరిస్థితిలో ఆటో కార్మికులున్నారని, తమను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరారు. బుధవారం దుబ్బాక మండలంలోని సిద్దిపేట మెదక్ జాతీయ రహదారిపై తిమ్మాపూర్ స్టేజి ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ద గుండవెల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు గూడురీ స్వామి మాట్లాడుతూ ఫైనాన్సుల్లో తెచ్చిన అప్పులు చెల్లించలేని పరిస్థితిలోకి ఆటో కార్మిక రంగాన్ని ఈ ప్రభుత్వం నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత ప్రయాణ పథకం తమ ఉపాధిని దెబ్బతీసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, ఆటోలలో మహిళ ప్యాసింజర్లు ఎక్కకపోవడంతో రోజంతా తిరిగిన చేతికి వంద రూపాయలు కూడా సంపాదించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటో యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరిపి తమకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మల్లుగారి అశోక్, మద్ది బాలయ్య , అశోక్, యాదగిరి ఉన్నారు

బెజ్జంకి: ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తుండడంతో మా బతుకుదెరువు దెబ్బతింటోందని, ఇప్పుడు మా బతుకుదెరువెట్లని అవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాలని ఆటోడ్రైవర్లు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాలని కోరుతూ బుధవారం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆటో యూనియన్ అద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటోడ్రైవర్లు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుంచి నలువైపులా సుమారు 40 కిలోమీటర్ల వరకు ఆటోలతో జీవనం సాగిస్తున్నారని, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో ఆటోల్లో ప్రయాణికులు తగ్గి తమ ఉపాధికి దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆటోలకు ఇంధన ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొందని,తమకూ ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని ఆటో కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల చూపు కాంగ్రెస్ వైపు

**– కొనసాగుతున్న మంతనాలు**



ముదిగొండ: మండలంలోని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు 10 ఏళ్ల పాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండటంతో మండలంలో బిఆర్ఎస్ నాయకత్వమంతా మంచి జోష్‌లో ఉన్నారు. ఈఏడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడంతో మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల చూపు అధికార కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లీనట్లు తెలుస్తోంది. మండలంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీలో చేరమని ఫోన్లో మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు, నియోజకవర్గంలోని బోనకల్లు, చింతకాని మండలాల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకత్వమంతా కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధమవుతున్నారని అ పార్టీ కార్యకర్తలు బహిరంగ చెప్పుకుంటున్నారు. ప్రధానంగా మండలంలోని మండల స్థాయి ప్రజాప్రతినిధులతో వివిధ గ్రామాల్లో ఉన్న పార్టీ క్యాడర్ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. గ్రామస్థాయి పార్టీ శ్రేణులు, గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈనెలాఖరు వరకు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని, ఆ దిశగా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వమంతా ఆలోచనలు చేస్తున్నారని మండలంలో టాక్ వినబడుతుంది. మండలంలోని ప్రధాన నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్లో చేరితే మండలంలోని బిఆర్ఎస్ పార్టీ దాదాపు ఖాళీ అయినట్టేనని పలువురు అంటున్నారు. ముదిగొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్లో చేరికల ప్రభావము నియోజకవర్గంలో ఉన్న మండలాలలో ఉన్న క్యాడర్ పై చూపుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో బిఆర్ఎస్‌లో చేరిన వారందరూ కూడా సొంత గూటికి వచ్చేందుకు మొగ్గు చూపుతున్నారని తెలిసింది.

# శబరిమలలో కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్..వెనుతిరుగుతున్న అయ్యప్ప భక్తులు!




శబరిమలలో రోజురోజూకు భక్తుల తాకిడి పెరుగుతోంది. ఎప్పుడులేని విధంగా స్వామివారి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

అయితే గతవారం మిచౌంగ్ తుపాను కారణంగా వచ్చే భక్తుల సంఖ్య తగ్గినప్పటికీ.. గత రెండు రోజుల నుంచి భారీ సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుంటున్నారు. అయితే తుపాను ప్రభావం తగ్గడంతో ఒకసారిగా భక్తుల తాకిడి పెరగడం కారణంగా దర్శనానికి రెండు నుంచి మూడు రోజు పడుతుందని తెలుస్తోంది.

శబరిమల దర్శనానికి సంబంధించి వస్తున్న వార్తలపై ప్రతిపక్షాలు ప్రభుత్వని విమర్శిస్తున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. దీనిపై నేతలు చర్చించాల్సిన అవసరం ఉందని కేరళ ఎంపీ ఎన్ ప్రతాపన్ లోక్‌సభకు నోటీసులు పంపారు. శబరిమల ట్రాఫిక్ నియంత్రణలో దేవస్వం బోర్డు, పోలీసులు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటున్నారని ఆరోపించారు.

అయితే ప్రస్తుతం అయ్యప్ప ఆలయంలో మండల–మకరవిళక్కు పూజలు కొనసాగుతున్నాయి. ఈ పూజలకు వచ్చే భక్తల సంఖ్య ఎప్పుడు లేని విధంగా పెరిగింది. దీంతో 80 నుంచి లక్ష వరకూ భక్తులు రావడంతో దర్శనానికి 18 నుంచి 24 గంటల పడుతోంది. దీని కారణంగా యాత్రికులు క్యూలైన్‌లో ఎక్కువసేపు నిరీక్షించలేక దర్శనం చేసుకోకుండానే తిరిగి వెళ్లిపోతున్నారు. వీరిలో ఎక్కువ శాతం ఏపీ, కర్ణాటక, తమిళనాడుకు చెందిన భక్తులుగా తెలుస్తుంది.

కొండకు చేరుకోవాలంటే సుమారు రెండు రోజులు పాటు రోడ్డుపై ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా మంగళవారం బుకింగ్ చేసుకునే భక్తుల కారణంగా మరింత రద్దీ పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శబరిమల రద్దీని తగ్గించడంలో అనుభవం ఉన్న సీనియర్ అధికారులను సన్నిధానం డ్యూటీకి కేటాయించలేదని భక్తులు మండిపడుతున్నారు. అయితే ప్రతిరోజు 80,000 మందికి పైగా యాత్రికులు శబరిమలను సందర్శింస్తుండగా కేవలం 1850 మంది పోలీస్ సిబ్బందిని మాత్రమే నియమించారు.

గతంలో రద్దీ పెరిగినప్పుడు క్యాంపుల నుంచి ఎక్కువ మంది పోలీసులు వచ్చేవారు. కానీ ఈసారి మాత్రం పోలీసులు సంఖ్య తక్కువగా ఉంది. ఇది ఇలా ఉండగా శబరిమల అంశంపై సీఎం పినరయి విజయన్ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్, ముఖ్య కార్యదర్శి, దేవస్వామ్ బోర్డు అధ్యక్షుడు, కమిషనర్, డీజీపీ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు నిళక్కల్ నుంచి పంబ వరకూ బస్సులు గంటల కొద్దీ రోడ్లపై నిలిచిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారు.

# బలమైన ప్రతిపక్ష పాత్రను పోషిద్దాం

**– శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు**



భద్రాచలం రూరల్: బలమైన ప్రతిపక్ష పాత్రను పోషిద్దాం అని శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో సిపిఐ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకుల సమావేశం బీఆర్ఎస్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన పోరాడే గొంతుకగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడల్లా భద్రాచలం ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు విన్నవిస్తానని, ప్రధానంగా సాగు, త్రాగునీరు, భద్రాచలం పట్టణ అభివృద్ధిపై దృష్టిసారించి నియోజకవర్గ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడతానన్నారు. గతంలో గెలిచిన శాసనసభ్యులకు నాకు ఉన్న తేడా ప్రజా క్షేత్రంలో నిరూపించుకుంటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎర్రజెండా కింద ఉండి నా మీద నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీలో చేరి విజయాన్ని అందించిన సిపిఐ మాజీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిద్దామని, భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రావలసిన నిధులపై ప్రభుత్వాలకి అవకాశం దొరికినప్పు డల్లా విన్నవించుకోవాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి హామీల అమల కొరకు పోరాటం చేయాలని, పోరాటాలు మనకు ఏమీ కొత్త కావని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రోద్బలంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడాలని కార్యకర్తలను కోరారు. గతంలో నేడు ఎప్పటికీ నాది ప్రజల పక్షాన పోరాటమేనని ఉద్ఘాటించారు. నా నిర్ణయానికి కట్టుబడి సిపిఐ నుండి బిఆర్ఎస్‌లో చేరిన డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పోషణ లోప చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

పాల్వంచ: గర్భిణి నుండి ఆరోగ్యవంతమైన చిన్నారుల జననం వరకు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అంగన్వాడి సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశం హాల్లో జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ లోపల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. చిన్నోళ్ల ఆరోగ్య పరిరక్షణ నూరు శాతం బరువు ప్రక్రియ జరగాలని తెలిపారు. ఆన్‌లైన్ ప్రక్రియలో వ్యత్యాసం ఉండడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నమోదులో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పోషణ లోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని 11 ప్రధాన అంగన్వాడి కేంద్రాల్లో ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సున్న చిన్నారులు 32,358 మంది 3-6 సంవత్సరాల వయస్సున్న 27,077 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. అలాగే 11 ప్రధాన అంగన్వాడి కేంద్రాల పరిధిలో 7,436 మంది గర్భిణీలు, 7,181 మంది బాలింతలకు ఆరోగ్య లక్ష్మి ద్వారా బలవర్ధక ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. చిన్నారుల నమోదు ప్రక్రియ నూరు శాతం జరగాలని వ్యత్యాసం ఉండడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీలకు బాలింతలకు రేషన్ అందక పోతే సిడిపిఓలను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణులకు, బాలింతలకు రోజువారి మెనూ ప్రకారం ఆహారం అందజేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు మరమ్మత్తులు మరుగుదొడ్ల నిర్మాణానికి 2018 సంవత్సరంలో నిధులు మంజూరు చేస్తే ఎందుకు పూర్తి చేయలేకపోయారని టీఎస్ ఈడబ్ల్యూ ఇంజనీర్ అధికారులను ప్రశ్నించారు. నిర్మించడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.. నిధులు మంజూరు చేసింది మీ దగ్గర పెట్టుకోవడానికి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలపై డాక్యుమెంటేషన్ నివేదికలు అందజేయాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల్లో వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించాల్సి ఉన్నందున ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని సిడిపిఓలను అడిగి తెలుసుకున్నారు. జూలూరుపాడు ఎంపీడీవోతో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండాలని వాటిపై నివేదికలు అందజేయాలని చెప్పారు. రానున్న ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయు విధంగా చర్యలు చేపడతామని, వాస్తవ నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాలను పర్యవేక్షణ చేయాలన్నారు. పోషణలోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇంటింటి పర్యవేక్షణ జరగాలని చెప్పారు. పోషణ లోపం ఉన్న చిన్నారిలో ఆరోగ్య పరిరక్షణకు ఇంటింటి పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల్లో చిన్నారులు ఆరోగ్యంలో ప్రగతి రావాలని సూచించారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు



యాదగిరిగుట్ట, డిసెంబర్ 14(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట పట్టణం లోని పలు హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి గురువారం ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదు లోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరిం చారు.

# రైసు మిల్లుల్లో ధాన్యం నిల్వలకు చోటు కరువు

కామారెడ్డి, : జిల్లాలోని రైసు మిల్లుల్లో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. సీఎంఆర్ ధాన్యం, రైసుమిల్లుల్లో, గోదాంలలో ఎక్కడికక్కడే నిల్వలు అలాగే ఉండిపోయాయి. రాష్ట్ర గిడ్డంగులు, ఎఫ్‌సీఐ గోదాంలు ఖాళీ కాకపోవడంతో మిల్లుల్లో కస్టం మిల్లింగ్ ధాన్యం సంచులు నిల్వలు అలాగే ఉండిపోవడంతో ఈ యాసంగి సీజన్ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు మిల్లుల్లో చోటు లేకుండా పోతోంది. ఈ సీజన్‌లో కొనుగోలు చేసే ధాన్యాన్ని ఎక్కడ దింపుకోవాలంటూ మి ల్లర్లు సైతం తర్జనభర్జన పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాక మిల్లుల్లో, గోదాంలో గత సీజన్‌లకు సంబంధించి ధాన్యం అలాగే ఉండడంతో అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉంది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 200లకు పైగా రైసుమిల్లులు ఉన్నాయి. ఇందులో 135 రా రైసుమిల్లులు ఉండగా 35పైగా బాయిల్డ్ రైసుమిల్లులు ఉన్నాయి. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యాన్ని బాయిల్డ్ రైసుమిల్లులకు కేటాయిస్తోంది. ఈ మిల్లుల్లో ఇప్పటికే గత వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి ధాన్యం నిల్వలు అలాగే ఉండిపోయాయి. మరోవైపు గోదాంలు కూడా ఖాళీగా లేవు. జిల్లాలో రెండు చోట్ల మాత్రమే ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. ఈ గోదాంల్లో సైతం సీఎంఆర్ నిల్వలు పేరుకుపోయాయి. ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాకపోవడంతో ఈ గోదాంలలో నిల్వలు ఖాళీ కావడం లేదని సంబంధిత శాఖ అధికారులు



చెబుతున్నారు. జిల్లాలో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించింది కూడా ధాన్యం మిల్లుల్లోనే ఉండిపోయింది. 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి 2,76,677 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లు మర ఆడించి సీఎంఆర్ కింద తిరిగి ప్రభుత్వానికి 1.88 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తిరిగి అప్పగించాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు 1.33 వేలు మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసును ప్రభుత్వానికి అప్పగించారు. మరో 55వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసు మిల్లుల వద్దే ఉంది. గత వానాకాలం సీజన్‌లోనూ 4.90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లర్లకు అప్పగించారు. ఈ సీజన్‌కు సంబంధించి ఒక టన్ను కూడా సీఎంఆర్‌ను ఇప్పటికీ తిరిగి అప్పగించలేదు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాంతో పాటు సాధారణ గోదాంలు సుమారు 35కు పైగానే ఉన్నాయి. ఈ గోదాంలో ఎఫ్‌సీఐ సంస్థయే అధిక కెపాసిటీ గల ధాన్యం నిల్వలే ఉంటాయి. జిల్లాలోని కామారెడ్డి శివారులోని గత కలెక్టరేట్ సమీపంలో 15వేల మెట్రిక్ టన్నుల, నర్సన్నపల్లి వద్ద 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎఫ్‌సీఐ గోదాంలు మాత్రమే ఉన్నాయి. వీటితో పాటు బాన్సువాడలో ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే ?సీఎంఆర్ బియ్యం నిల్వలతో నిండిపోయాయి. ఇక మిగతా గోదాంలు ఎరువుల నిల్వలతో నిండిపోయాయి. కామారెడ్డిలోని 4 ఎఫ్‌సీఐ గోదాంలు గత కొన్నిరోజుల నుంచి ఖాళీగా లేవు. ఈ గోదాంలోని సీఎంఆర్‌ను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు కొన్ని రోజులుగా వ్యాగన్లు రాక అలాగే ఉండిపోతున్నాయి. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం సిద్ధం అవుతోంది. ఈ సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన కొనుగోలు కేంద్రాలకు 5.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు తరలించే అవకాశం ఉంది. కానీ ఇటీవల వరి పంటకు వచ్చిన తెగుళ్లతో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన 4.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాలకు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అదికారులు భావిస్తున్నారు. కొనుగోళ్లకై జిల్లా వ్యాప్తంగా 350 కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే 27 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే కేంద్రాల నుంచి ?ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించడంపై అధికారులు మిల్లర్లు తర్జనభర్జన పడుతున్నారు. మిల్లుల్లో ధాన్యాన్ని దింపుకునేందుకు చోటు లేకపోవడం, గోదాంలు ఖాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కడ దాచేదనే దానిపై సందిగ్ధత నెలకొంటుంది.

## కొండగట్టుకు కాళేశ్వరం జలాలు



మల్యాల : సీఎం కేసీఆర్ అన్నట్లుగానే కొండగట్టు ఆంజనే యస్వామి దేవస్థానానికి కాళేశ్వరం జలాలు చేరుకోనున్నాయి. ఇందుకు గాను ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి కాగ పైపులైన్ మార్గంలో చదును పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జడ్పీటీసీ కొండపల్కుల రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఫిబ్రవరి 15న కొండగట్టుకు సీఎం వచ్చిన సందర్భంలో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కొండ పైన సమృద్ధిగా నీటి వనరులు అందుబాటులో ఉంచడానికి సమీప వరదకాలువ నుంచి సంతోళ్ల లొద్ది ద్వారా నీటిని తీసుకురావాలని ఆ దేశించారు. దీంతో ఇరిగేషన్ అధికారులు పలు మార్లు పర్యటించి ప్రతిపాద నలను ప్రభుత్వానికి నివేదించారు. రూ.13.50 కోట్లు మంజూరు చేయడంతో ఇటీవటే టెండర్లు పూర్తయ్యాయి. వరదకాలువ 81 కి.మీ వద్ద నుంచి సంతో ళ్లలొద్ది వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించనున్నారు. వరదకాలువ వద్ద పంపుహౌస్ నిర్మించి అక్కడ ఏర్పాటు చేసే రెండు పంపు మోటార్ల ద్వారా నీటిని సంతోళ్లలొద్ది వరకు పంపి అక్కడి నుంచి కొండపైకి కాళేశ్వరం జలాలు వెళ్లనున్నాయి. పనులను ఆరు నెలల్లో ముగించాలని ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు అధికా రులు తెలిపారు.

## విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకం



వికారాబాద్ : విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పాపిరెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లోట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగయ్య ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, కోశాధికారిగాప్రకాశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్న చిన్న ప్రైవేటు పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. నాణ్యమైన విద్య అందినప్పుడు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌ఎన్ రెడ్డి, రాంచందర్, కేఎస్ రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు భారీగా తరలనున్న ధాన్యం

వికారాబాద్, : ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా కొన్ని రోజులుగా కార్యాచరణతో పనిచేస్తున్నారు. వరి విస్తీర్ణం ఆధారంగా జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు, ఇతర సదుపాయాల కల్పనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో యాసంగిలో 90,522.05ఎకరాల్లో వరి సాగుచేశారు. దీన్ని బట్టి 2,04,000 టన్నుల ధాన్యం దిగుబడొచ్చే ఆస్కారముండగా, గ్రేడ్ రకాల ధాన్యం 11,878 మెట్రిక్ టన్నులొస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మొత్తం దిగుబడిలో స్థానిక అవసరాలకు 38,760టన్నులు, విత్తనం కోసం 2125టన్నులు వినియోగించొచ్చని అనుకుంటున్నారు. ఇవన్నీ పోను కొనుగోలు కేంద్రాలకు 1,65,240టన్నుల ధాన్యం రావొచ్చని అంచనా వేస్తున్నారు. అందుకు జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటుకు నిర్ణయించారు. వాటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 24, ప్యాక్స్ 58, డీసీఎంఎస్ 33, ఏఎంసీలు 5, ఎఫ్‌పీసీఎస్ ఆధ్వర్యంలో 3 కేంద్రాల చొప్పున ఏర్పాటుకు ప్రతిపాదించారు. జిల్లాలోని 18 మండలాల్లో వరి సాగు చేశారు. అత్యధికంగా బొంరాసపేట మండలంలో 14,777.13 ఎకరాల్లో, అత్యల్పంగా మర్పల్లి మండలంలో 0.25 ఎకరాల్లో సాగు చేశారు. మండలాల వారీగా చూసుకుంటే దోమ మండలంలో 12,935.13 ఎకరాల్లో, దౌల్తాబాద్ 11,159.34, యాలాల్ 10,949.21, కొడంగల్ 7,458.18, కులకచర్ల 7,357.35, పరిగి 5,501, ధారూరు 4,650.09, తాండూరు 4,518.05, చౌడాపూర్ 3,735.38, పెద్దేముల్ 3,567.13, బషీరాబాద్ 3,446.14, మోమిన్‌పేట్ 212.32, వికారాబాద్ 124.28, పూడూరు 47.2, నవాబ్‌పేట 44.29, కోట్‌పల్లి మండలంలో 33.2 ఎకరాల చొప్పున వరి సాగు చేశారు. ఏప్రిల్ నెల చివరి వారం వరకల్లా 15వేల టన్నుల ధాన్యం మార్కెట్‌కొచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మేలో 1.1లక్షల టన్నులు, జూన్‌లో 40,240 టన్నుల చొప్పున కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని భావిస్తున్నారు. ఏప్రిల్ మూడో వారం చివరి కల్లా వరి కోతలు జోరందుకోనున్నాయి. ఈ లోగా కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటు చేయాలని, మొత్తం 41.31లక్షల గన్నీ బ్యాగులు అవసరమవుతాయని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రేషన్ డీలర్ల వద్ద, ఇంతకు ముందు ఉపయోగించినవి 19,52,200, కొత్త బస్తాలు 19,07,500 చొప్పున అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఇంకా 3,23,240 బ్యాగులు అవసరమని అంచనా వేశారు. 3వేల టార్పాలిన్ షీట్లు అవసరం ఉండగా 2,400 ఉన్నాయని, 600 షీట్లు తెప్పించేందుకు చర్యలు చేపట్టారు. ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు 123 ప్యాడీ క్లీనర్లు అవసరం అని ప్రతిపాదించారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలనకు 246 మీటర్లు అవసరం కాగా.. 275 ఉన్నాయి. 264ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచారు. సేకరించిన ధాన్యం నిల్వలకు తాండూరు, పరిగి, కొడంగల్‌ల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీల గోదాములను సిద్ధం చేశారు.ఒక్కో గోదాములో 2,500 టన్నుల వంతున మూడు గోదాముల్లో 7,500 టన్నుల ధాన్యం నిల్వకు అవకాశం ఉంది. అదనంగా వచ్చే ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలనే విషయమై ఉన్నతాధికారుతో చర్చిస్తున్నారు. జిల్లాలో గతంలో ధాన్యం సేకరణ ప్రారంభమైనా గన్నీ బస్తాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గన్నీ బ్యాగులు లేక కొనుగోళ్లు నిలిచిపోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించక నిల్వలు పేరుకుపోయి కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులతో రైతులు ఇబ్బందులుపడ్డారు. ఆన్‌లైన్‌లో సాగు విస్తీర్ణం నమోదుకాక కూడా ఇక్కట్లు పడ్డారు. ధాన్యం తెచ్చిన తర్వాత వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి నష్టపోయారు. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు



అవసరమైన టార్పాలిన్లు లేక ఇబ్బంది పడ్డారు. గతంలో ఎదురైన ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటేనే అవాంతరాలు లేకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది.

## దివ్యాంగులపై దాడులు అమానుషం



సిరిసిల్ల: దివ్యాంగులపై దాడులు అమానుషమని, దాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళారపు రాజేందర్ అన్నారు. సిరిసిల్ల పట్టణం శ్రీభగవాన్ సత్యసాయి సేవా మందిరం ఆవరణలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేందర్, జిల్లా నాయకుడు మామిడాల నరేష్ మాట్లాడారు. రాష్ట్రంలో అక్కడక్కడ దివ్యాంగులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దివాంగ్యులపై దాడులు చేసిన వారిపై ఫిర్యాదు చేసినా రాష్ట్రంలో అక్కడక్కడ కేసులు నమోదు కావడం లేదని, నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగులపై రాష్ట్రంలో ఎక్కడ దాడులు జరిగినా పాలకులు, అధికారులు వెంటనే స్పందించాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్

తాండూరు, : తాండూరు నియోజకవర్గంలో కాగ్నా, కాక్రవేణి నదుల్లో ఇసుక తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు దోచుకుంటున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాల ఇసుక అక్రమ రవాణాకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వ నిర్ణయించింది. ప్రభుత్వమే ఇసుక అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు నిర్ణయించింది. వాల్టా చట్టానికి అనుగుణంగా కలెక్టర్ ఆధ్వర్యంలో తహసీల్దార్లకు బాధ్యతలు కట్టబెట్టి ఇసుకను తవ్వుకునే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనిపై ఇటీవల కలెక్టర్, మైనింగ్, భూగర్భ జలశాఖ అధికారులతో సమీక్షించారు. ఒక్కో ట్రిప్పు ఇసుక ట్రాక్టర్ తరలింపునకు రూ.600 చొప్పున ఫీజు విధించారు. జిల్లాలో అత్యధికంగా ఇసుక తాండూరు డివిజన్ పరిధి తాండూరు, బొంరాసపేట్, యాలాల, కొడంగల్, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లో లభ్యమవుతుంది. ఈ ప్రాంతాల్లోనే పెద్దఎత్తున అక్రమ రవాణా సైతం జరుగుతోంది. కాగ్నా, కాక్రవేణి, మూసి నదుల్లో ఇసుక తవ్వుతూ రాత్రీ పగలు తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.4వేల నుంచిరూ.6వేల వరకు అమ్ముతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం




అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాలగతంలో ఇసుక అమ్మకాల కోసం ప్రభుత్వం రూ.1800 నిర్ణయించగా,ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ధరను రూ.600కు తగ్గించారు. కొత్త విధానంలో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ఇసుక రవాణా ట్రాక్టర్లను జీపీఎసతో అనుసంధానం చేసి అమ్మకాలు జరపాలని నిర్ణయించారు. కాగా ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పూర్తిస్థాయి విధి విధానాలను ప్రభుత్వం వెల్లడించనుంది.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్ల : జూనియర్ కార్యదర్శుల ప్రొబిషన్ కాలం ఈ నెల 11వ తేదీతో పూర్తయిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని లేకుంటే ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్లు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌తోపాటు జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జడ్పీ సీఈవో గౌతంరెడ్డిలను కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయడంతో పాటు గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీకాంత్, సిద్దుల శ్రీనివాస్,బూస మల్లిఖార్జున్, గుజ్జే వాణి, ఉన్నారు.

# సత్ఫలితాలు ఇస్తున్న నీటికుంటలు

జన్నారం : కవ్వాల్ అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికా రులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వన్య ప్రాణులకు అవసరమైన ఆహారం, నీటిని ఏర్పాటు చేయ డంతో పాటు వాటిని సంరక్షించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇక్కడ వన్య ప్రాణులు, పక్షి జాతుల సంఖ్య పెరిగింది. వేసవిలో అట వీప్రాంతంలో నీటి కుంటలు ఏర్పాటు చేసి నీరు నింప డం తో వన్యప్రాణులు, పక్షులు దాహార్తి తీర్చుకుంటున్నాయి. గతంలో లేని విధంగా ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్ర తలు అధికమయ్యాయి. గత మార్చి, ఏప్రిల్‌తో పోలిస్తే ఈ యేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఉష్ణోగ్రత్తలు అత్యధి కమయ్యాయి. గత నెల నుంచి పోల్చిన క్రమంలో ఉష్ణోగ్ర తలు 43 డిగ్రీల ఉష్ణోగత్రలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రతమయ్యే అకాశాలు లేకపోలేదు. ఎంతటి జలసిరులు ఉన్నా ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో నీటి నిల్వపై అటవీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. అటవీ అధికారులు వన్య ప్రాణులకు నీటి లభ్యతతో పాటు గడ్డి క్షేత్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈయేడు కవ్వాల టైగర్ జోన్‌లో ఉష్ణోగ్రతలు అధికం కావడంతో వన్య ప్రాణు లకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో అటవీ శాఖ అధికారులు పక డ్బందీగా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా పల్లపు ప్రాం తాలతో పాటు లోతట్టు ప్రాంతాలను గుర్తించడమే కాకుం డా వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాలను ఎన్నుకుని వాటి ప్రాంతాల్లో నీటికుంటలు, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడంతో సాసర్‌వేల్స్ ఏర్పాటు చేయడం చేపట్టారు. దీంతో అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. ము ఖ్యంగా గత మూడేళ్లలో



నీటికుంటలు అధికంగా తవ్వ డంతో నీటి నిల్వలు అంతరించపోకుండా సోలార్ పంపులు వేయడం వల్ల ప్రకృతి సిద్ధంగా నీటి నిల్వలు పెరిగాయి. దీంతో వన్య ప్రాణుల దాహార్తి పూర్దిస్థాయిలో తీరే విధంగా అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. కవ్వాల అటవీ ప్రాంతంలో నీరు దొరకక వన్యప్రాణులు మృత్యువాత పడడంతో గతంలో వాగులు వంకల్లో బావులు తవ్వేవారు. వాటికి భిన్నంగా రెండు సంవత్సరాలుగా కంపా నిధులతో పల్లపు ప్రాంతాలను ఎంచుకుని విస్తారంగా నీటి కుంటలను లోతట్టు ప్రాంతాల వద్ద ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో కురిసిన నీరు చేరడమే కాకుండా కడెం ప్రధాన కెనాల్‌కు అనుసంధానంగా కొన్ని చెక్ డ్యాంలతో పాటు నీటికుంటలు ఏర్పాటు చేశారు. దీంతో కాలంతో సం బంధం లేకుండా నీరు పుష్కలంగా ఉండేలా చర్యలు చేపట్టారు. దీనికి తోడు నీటి కుంటల వద్ద సోలార్ పంపులు ఏర్పాటు చేయడం వల్ల 24 గంటల పాటు సోలార్‌తో నడిచే పంపుల ద్వారా నీరు బయటకు రావడంతో వన్యప్రాణుల దాహార్తి తీరుతుంది. వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం మరో పరీక్షగా ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా మ్యాప్‌ను రూపొందించారు. మ్యాప్ ఆధారంగా .నీటి లభ్యత ప్రాంతలను ఎంచుకుని గడ్డి క్షేత్రాలను ఏర్పాటు చేశారు. దీంతో శాకాహార జంతువులకు ఆహారం (గడ్డి, నీరు) లభించే ప్రాంతాలను ఎంచుకునే విధంగా తయారు చేశారు. దీంతో ఏ ప్రాంతంలో పచ్చి గడ్డి దొరుకుతుందో అదే ప్రాంతంలో నీరు లభించడంతో వన్య ప్రాణులు గ్రామాల్లోకి రావడం తక్కువైంది. ఈ వేసవిలో నీటి కోసం 80 సాసర్‌వెల్స్ ఏర్పాటు చేయగా 130 నీటి కుంటలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 80 కుంటల వద్ద సోలార్ పంపులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కవ్వాల అభయారణ్యంలో వేసవి వస్తుందనగానే వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం, కార్చిచ్చు నుంచి అడవిని కాపా డుకోవడం అటవీ శాఖ అధికారుల ముందున్న పరీక్షలు. ఈ నేపథ్యంలో అటవీ అధికారులు కార్చిచ్చు బారిన పడకుండా నాలుగు సంవత్సరాలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక మిషనరీతో ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయడం, దీంతో పాటు పశువులను అడవిలోకి రానివ్వకుండా చూడడంతో కార్చిచ్చును పూర్తిస్థాయిలో విధంగా అభివృద్ధి చేశారు. దీంతో పాటు ఏ అటవీ ప్రాంతంలో కార్చిచ్చు మొదలైందో దానిని శాటిలైట్ ద్వారా అనుసంధానం చేసి బీట్ అధికారితో పటు ఉన్నతాధికా రులకు మెస్సెజ్ వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో కార్చి చ్చు ఉన్న ప్రాంతానికి అధికారులు త్వరగా చేరుకుని ఆర్పివేస్తున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో గతంలో పదుల సంఖ్యలో దాహా ర్తి తీర్చుకునేందుకు వచ్చి వన్య ప్రాణులు మృత్యువాత పడేవి. ఇప్పుడు వన్య ప్రాణుల మృత్యువాత 98 శాతం తగ్గిందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఈ యేడు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. భూగర్భ జలాలన్నీ అడుగంటి పోయే పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# అర్జున అవార్డు దక్కబోతుందా?

మహమ్మద్ షమీ.. ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ 2023 ఎడిషన్ జరిగినన్ని రోజులు అతని పేరు ఎంతలా మారుమోగిపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.కేవలం మనదేశంలో మాత్రమే కాదండోయ్ క్రికెట్ ప్రపంచం మొత్తం కూడా అతని ప్రతిభకు సలాం కొట్టింది. ఎందుకంటే వరల్డ్ కప్ టోర్నీ మధ్యలో ఊహించని రీతిలో లక్కీ ఛాన్స్ దక్కించుకున్న మహమ్మద్ షమి ఏకంగా టీమ్ ఇండియాకి లక్కీగా మారిపోయాడు. అతనే లేకపోతే భారత జట్టు అన్ని మ్యాచ్లు గెలవలేదేమో అనే విధంగా అతని ప్రదర్శన కొనసాగింది అని చెప్పాలి. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య గాయపడటంతో ఇక జట్టులో చోటు దక్కించుకున్న షమి ప్రతి మ్యాచ్ లోను ఐదు వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలకపాత్ర వహించాడు. అతి తక్కువ మ్యాచ్లలోనే ఎక్కువ వికెట్లు పడగొట్టి టాప్ వికెట్ టేకర్ గా కూడా రికార్డు సృష్టించాడు అని చెప్పాలి. అయితే అతను బంతి అందుకున్నాడు అంటే చాలు ప్రత్యర్థి బ్యాట్స్మెన్లు అందరూ కూడా వనికి పోయే విధంగా అతని వరల్డ్ కప్ ప్రస్థానం కొనసాగింది. ఇలా వరల్డ్ కప్ లో మ్యాచ్లు జరిగినన్ని రోజులు కూడా కోహ్లీ గురించి క్రికెట్ ప్రపంచం మొత్తం చర్చించుకుంది అని చెప్పాలి. ఇలా వరల్డ్ కప్ మొత్తంలో కూడా అద్భుతమైన ప్రతిభ కనబరిచిన మహమ్మద్ షమీకి ఇక ఇప్పుడు సెలక్షన్ కమిటీ ఒక అత్యున్నతమైన అవార్డును ప్రకటించేందుకు సిద్ధమైంది అన్నది తెలుస్తుంది. ఏకంగా క్రీడల్లోనే



రెండో అత్యున్నత అవార్డుగా ఉన్న అర్జున అవార్డు రేసులో మహమ్మద్ షమీ ఉన్నాడు. ఇక ఈ అవార్డుకు ఆయన పేరును సెలక్షన్ కమిటీ పరిశీలిస్తుందట.వరల్డ్ కప్ లో మహమ్మద్ షమీ చేసిన ప్రదర్శనకు గాను ఇక అవార్డుకు అతనిని నామినేట్ చేసినట్లు టాక్.వరల్డ్ కప్ లో ఏకంగా ఏడు ఇన్నింగ్స్లలో 24 వికెట్లుతీసాడు మహమ్మద్ షమి.

# జట్టు నుంచి పక్కన పెడతారా




సాధారణంగా ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఎప్పటికప్పుడు ఐసీసీ ర్యాంకింగ్స్ ను ప్రకటిస్తూ ఉంటుంది మూడు ఫార్మర్లలో కూడా బ్యాట్స్మెన్, బౌలర్, ఆల్రౌండర్లకు సంబంధించి ర్యాంకింగ్స్ అనౌన్స్ చేస్తూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇలాంటి ర్యాంకింగ్స్ లో ఎవరైనా ఆటగాడు నెంబర్ వన్ స్థానంలో చోటు సంపాదించుకున్నాడు అంటే అతని గురించి అందరూ చర్చించుకుంటూ ఉంటారు. అయితే ఇలా ఐసీసీ ర్యాంకింగ్స్ లో నెంబర్వన్ స్థానంలో నిలవడం అంటే అంత సులువైన విషయమేమీ కాదు.ప్రపంచ క్రికెట్లో ఉన్న స్టార్ ప్లేయర్లు అందరితో పోల్చి చూస్తే అత్యుత్తమ ప్రదర్శన చేసినప్పుడే ఇలా ఐసీసీ ర్యాంకింగ్స్ లో నెంబర్వన్ స్థానాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇలా ఒక ఆటగాడు ర్యాంకింగ్స్ లో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడంటే ఇక అతనికి తుది జట్టులో చోటు కంపల్సరీ గానే ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం అలా జరగలేదు.

అతను ఐసీసీ ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్ లో నెంబర్ వన్ బౌలర్. కానీ చివరికి అతనికి తుది జట్టులో చోటే దక్కలేదు. అతను ఎవరో కాదు భారత యంగ్ బౌలర్ రవి బిష్ణయ్. సౌత్ ఆఫ్రికా తో జరిగిన రెండో టి20 మ్యాచ్ లో అతన్ని పక్కన పెట్టడం చర్చనీయాంశంగా మారిపోయింది. ఇదే విషయంపై మాజీ ప్లేయర్ గౌతం గంభీర్ స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. టి20 ఫార్మాట్లో నెంబర్ వన్ బౌలర్ గా ఉన్న రవి బిష్ణయ్ ని ఎందుకు పక్కన పెట్టారు అంటూ ప్రశ్నించాడు. గత సిరీస్ లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచాడు. అతడికి అవకాశం ఇవ్వాల్సిందే. ఛాన్స్ రాకపోయేసరికి ఆయన నిరాశ చెంది ఉంటారు. అయ్యర్ ను కూడా ఎందుకు తీసుకోలేదో అర్థం కావట్లేదు. దీనిపై మేనేజ్మెంట్ క్లారిటీ ఇవ్వాలి అంటూ గౌతమ్ గంభీర్ ప్రశ్నించాడు.

# క్షమాపణలు చెప్పిన రింకు సింగ్..?

గత కొంతకాలం నుంచి భారత క్రికెట్ లో తెగ మారుమోగిపోతున్న పేరు రింకు సింగ్. గత ఏడాది జరిగిన ఐపిఎల్ సీజన్ ద్వారా తన మెరుపు బ్యాటింగ్ తో ఒక్కసారిగా వార్తల్లో నిలిచిన ఈ యువ ఆటగాడు..ఏకంగా సెలెక్టర్ల చూపును కూడా ఆకర్షించాడు. అయితే ఐపీఎల్లోకి నిలకడగా రాణిస్తూ మిడిల్ ఆర్డర్లో మంచి ప్రదర్శనలు చేయడంతో ఇక భారత సెలెక్టర్లు అతనికి టీం ఇండియాలో చోటు కల్పించారు అని చెప్పాలి. అయితే భారత జట్టులోకి వచ్చిన తర్వాత కూడా అతను అదే ఆట తీరును కొనసాగిస్తున్నాడు. ఎన్నో ఏళ్ల నుంచి భారత జట్టును వేధిస్తున్న ఫినిషర్ పాత్రకు అతనే సరైన ఆటగాడు అని అందరూ నమ్మే విధంగా బ్యాటింగ్ విధ్వంసాన్ని సృష్టిస్తున్నాడు అని చెప్పాలి. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ కి వస్తూ ఏకంగా సిక్సర్లు ఫోర్లతో విరుచుకుపడుతూ స్కోరుబోర్డుకు సైతం ఆయాసం వచ్చే విధంగా పరుగులు చేస్తున్నాడు ఈ యువ ఆటగాడు. మొన్నటికి మొన్న ఆస్ట్రేలియా తో జరిగిన టి20 సిరీస్ లో ఇలాంటి విధ్వంసాన్ని కొనసాగించిన రింకు సింగ్.. ఇక ఇప్పుడు సౌత్ ఆఫ్రికా పర్యటనలో టీమిండియా ఆడుతున్న టి20 సిరీస్ లోనూ అదే మెరుపుల మెరిపిస్తున్నాడు. అయితే ఇటీవల జరిగిన రెండో టి20 మ్యాచ్ లో రింకు సింగ్ కొట్టిన సిక్సర్ దెబ్బకు మీడియా బాక్స్ గ్లాస్ పగిలింది అన్న విషయం తెలిసిందే. దీంతో రింకు సారీ చెప్పాడు. మార్క్ రమ్ వేసిన 19వ ఓవర్లో చివరి రెండు బంతులు రింకు సిక్సర్లుగా మలిచాడు.



అయితే ఒక భారీ సిక్సర్ కొట్టగా బంతి వెళ్లి నేరుగా గ్లాస్ కి తగలడంతో గ్లాస్ పగిలిపోయింది. ఈ విషయం గురించి మాట్లాడుతూ.. భారత్ మూడు వికెట్లు కోల్పోయాక నేను బ్యాటింగ్ కి వచ్చా. పిచ్ క్లిష్టంగా ఉండడంతో నెమ్మదిగా ప్రారంభించాను. చివర్లో నేను కొట్టిన సిక్సర్ కు గ్లాస్ పగిలింది. అందుకు క్షమాపణలు చెబుతున్న అంటూ రింకు చెప్పుకొచ్చాడు.

# ఇక నుంచి మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మెన్?



సాధారణంగా భారత జట్టులో మాత్రమే కాదు అంతర్జాతీయ క్రికెట్లో సైతం ఏ టీంలో చూసినా ప్రతి ఒక్క ఆటగాడికి టీం లో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది.

ఇక ఆటగాడి పాత్ర ఏంటి అన్న విషయం ముందుగానే నిర్ణయించబడి ఉంటుంది.బ్యాట్స్మెన్లు అందరూ కూడా మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఏ స్థానంలో బరిలోకి దిగాలి. ఇక ఆ స్థానంలో బ్యాటింగ్ కీ దిగిన సమయంలో ఎలా రాణించాలి అనే విషయంపై ముందుగానే వారికి ప్రత్యేకమైన ట్రైనింగ్ ఇస్తూ ఉంటారు.

అయితే భారత జట్టులో ఒక ఆటగాడి బ్యాటింగ్ స్థానం విషయంలో మాత్రం ఇప్పటికీ కూడా క్లారిటీ లేకుండా పోయింది అని చెప్పాలి. ఆ ప్లేయర్ ఎవరో కాదు కేఎల్ రాహుల్. ప్రస్తుతం భారత జట్టులో వికెట్ కీపర్ గా కీలక బ్యాట్స్మెన్ గా కూడా అదరగొడుతూ ఉన్నాడు రాహుల్. ఇక మంచి ఫామ్ లో ఉంటూ టీమ్ ఇండియాను విజయ తీరాలకు నడిపిస్తూ ఉంటాడు. అంతేకాదు అతని ఏకంగా టెక్నికల్ బ్యాట్స్మెన్ అని కూడా క్రికెట్ విశ్లేషకులు అభివర్ణిస్తూ ఉంటారు. అయితే భారత జట్టులో అతని స్థానం ఏంటి అన్న విషయంపై ఇప్పటికి క్లారిటీ లేదు. ఎందుకంటే ఎవరైనా ఓపెనర్ అందుబాటులో లేకపోతే.. ఓపెనింగ్ కి వస్తూ ఉంటాడు.

లేదంటే మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేస్తుంటాడు. కొన్ని కొన్ని సార్లు ఇక వన్ డౌన్ లో బ్యాటింగ్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీంతో అతన్ని ఓపెనర్ అనలా మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మెన్ అనాలా కూడా అభిమానులకు అర్థం కాదు. అయితే ఇక నుంచి రాహుల్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ గా అవతారం ఎత్తబోతున్నాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో మిడిల్ ఆర్డర్లో రాణిస్తున్నాడు రాహుల్. ఇకపై పూర్తిగా ఆ స్థానం పైన ఫోకస్ పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై బీసీసీఐ తో కూడా చర్చలు జరుపుతున్నాడట. ఐపీఎల్లోనూ మిడిల్ ఆర్డర్లోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్మెన్ గా వికెట్ కీపర్ గా రాణించేందుకే కేఎల్ రాహుల్ ఇక ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడు అనేది తెలుస్తుంది.

# రిటైర్మెంట్ ప్రకటించిన ప్లేయర్?

సాధారణంగా అంతర్జాతీయక్రికెట్ లోకి అడుగు పెట్టిన ప్రతి ఆటగాడు కూడా తమ కెరియర్ ని ఎక్కువ కాలం పాటు సాఫీగా కొనసాగించాలని అనుకుంటూ ఉంటాడు. ఈ క్రమంలోనే ఫిట్నెస్ ని కాపాడుకుంటూ ఇక నిలకడైన ఫాంతో జట్టులో చోటును సుస్థిరం చేసుకుంటూ ఉంటాడు అన్న విషయం తెలిసిందే.అయితే ఎంతటి స్టార్ ప్లేయర్ అయినా సరే ఒకానొక సమయం వచ్చినప్పుడు తప్పకుండా ఆటుకు రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే.

కేవలం క్రికెట్లో మాత్రమే కాదు ఏ ఆటలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది.కొంతమంది అవకాశాలు లేక నిరాశతో రిటైర్మెంట్ ఆలోచన చేస్తే ఇంకొంతమంది.. వయసు పెరిగిందని రిటైర్మెంట్ ప్రకటించడం లాంటివి చేస్తూ ఉంటారు. మరి కొంతమంది ఏదో ఒక ఫార్మాట్ కి పరిమితం కావడానికి మిగతా ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించి కెరీయర్ని సాఫీగా సాగించాలని అనుకుంటూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఇలా ఎవరైనా రిటైర్మెంట్ ప్రకటించాలి అనే ఆలోచన చేస్తే 40 ఏళ్ల వయసు దగ్గర పడుతున్న సమయంలో రిటైర్మెంట్ ఆలోచన చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఒక పాకిస్తాన్ క్రికెటర్ మాత్రం షాకింగ్ రీజన్ తో రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో ఇది కాస్త హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. ఏకంగా ఆటపై ఇష్టం తగ్గింది అనే కారణంతో పాకిస్తాన్ క్రికెటర్ ఆసద్ షఫిక్ అన్ని ఫార్మాట్లకు క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. నాకు క్రికెట్ పై మునుపు ఉన్నంత ఉత్సాహం ఇష్టం లేదు. అంతర్జాతీయక్రికెట్ ఆడేందుకు అవసరమైన ఫిట్నెస్ కూడా లేదు. అందుకే అన్ని ఫార్మాట్ల నుంచి వీడ్కోలు పలుకుతున్నాను అంటూ ఇటీవల ప్రకటన చేశాడు అసద్ షఫిక్. 37 ఏళ్ల షఫీక్ పాకిస్తాన్ తరపున 77 టెస్టులు 60 వన్డేలు 10 టి20 మ్యాచ్ లకు ప్రాతినిధ్యం వహించాడు అని చెప్పాలి. కాగా అతని రిటైర్మెంట్ తో అభిమానులు అందరూ కూడా షాక్ లో మునిగి పోయారు.



# ప్రదోష్ సెంచరీ ప్రసిద్ధ్ కృష్ణ హ్యాట్రిక్ పోర్ట్స్టోమ్



తమిళనాడు యువ బ్యాటర్ ప్రదోష్ రంజన్ పాల్ దక్షిణాఫ్రికా గడ్డపై శతకంతో చెలరేగాడు. దక్షిణాఫ్రికాఎతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్లో భారత్-ఎ తరపున ఆడుతున్న ప్రదోష్(164నాటౌట్)కి తోడు శార్దూల్ ఠాకూర్(40నాటౌట్) రాణించడంతో తొలి ఇన్నింగ్స్లో ఆధిక్యత లభించింది. సర్ఫరాజ్ ఖాన్(68) కూడా అర్ధసెంచరీతో రాణించడంతో రెండోరోజు కడపటి వార్తలందే సమయానికి భారత్ఎ జట్టు 5వికెట్ల నష్టానికి 371పరుగులు చేసింది. సాయి సుదర్శన్(14), దేవ్దత్ పడిక్కల్(30) బ్యాటింగ్లో రాణించినా.. కెప్టెన్ శ్రీకర్ భరత్(6), దఅవ్ జురెల్(0) తక్కువ స్కోర్లకే పెవీలియన్కు చేరారు. ఈ కనరయంలె ఇండియా-ఎ తరఫున తన తొలి మ్యాచ్ ఆడుతున్న ప్రదోష్.. తన 14 ఇన్నింగ్స్ల ఫస్ట్ క్లాస్ కెరీర్లో నాలుగో శతకాన్ని కొట్టాడు. అంతకుముందు టీమిండియా పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ హ్యాట్రిక్ సహా ఐదు వికెట్ల ప్రదర్శనతో (5/43) చెలరేగడంతో దక్షిణాఫ్రికా-ఎ జట్టు తొలి ఇన్నింగ్స్లో 319 పరుగులకు ఆలౌటైంది. స్పిన్నర్ సౌరభ్కుమార్కు మూడు, కావేరప్ప, శార్దూల్ ఠాకూర్కు తలో వికెట్ దక్కాయి. దక్షిణాఫ్రికా జట్టులో డుప్లెసిస్ సెంచరీతో(106) సెంచరీకి తోడు రూబిన్ హెర్మన్(95) తఅటిలో సెంచరీని చేజార్చుకున్నాడు..

# అభిమానుల స్వాంతనతో తేరుకున్నా

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ ఓటమి అనంతరం తొలిసారి మీడియా ముందుకొచ్చాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫైనల్లో ఓటమి తర్వాత మానసికంగా కృంగిపోయానని, ఆ దశలో అభిమానులు తనవద్దకొచ్చి విజయం కోసం పడ్డ శ్రమను అభినందిస్తుంటే కాస్త రిలీఫ్ చెందానన్నాడు. ఓటమి కొంత కష్టమే అయినా.. బాధ నుంచి బయటపడాలనే ఇంగ్లండ్కు వెళ్లానని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు తనకు అండగా నిలిచారన్నాడు. దీంతో తాను కొంత తేరుకోగలిగానని అన్నాడు. ఇప్పటికీ కొంతమంది అభిమానులు తన దగ్గరకు వచ్చి మ్యాచ్లో విజయం కోసం క్రీడాకారులు పడ్డ శ్రమను అభినందిస్తుంటే కాస్త రిలీఫ్గా ఉందని వ్యాఖ్యానించాడు. వన్డే ప్రపంచకప్ టోర్నీలో వరుస విజయాలతో దూసుకెళ్లిన టీమిండియా ఫైనల్స్లో ఓటమి చెందడం టీమిండియా క్రీడాకారులను తీవ్ర నిరాశలోకి నెట్టేసిన సంగతి తెలిసిందే.



# ఐసీసీ ర్యాంకింగ్స్లో.. మనోళ్లదే మొత్తం హవా?



భారత జట్టు అటు ప్రపంచ క్రికెట్లో పటిష్టమైన టీమ్స్ లో ఒకటిగా కొనసాగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. అటు బీసీసీఐ ఏకంగా వరల్డ్ క్రికెట్ ను శాసిస్తున్న క్రికెట్ బోర్డుగా కూడా కొనసాగుతూ ఉంది. ఎందుకంటే ప్రపంచంలోనే దనిక క్రికెట్ బోర్డుగా ఉంది బిసిసిఐ. ఇక భారత్లో క్రికెట్కు ఉన్న క్రేజే బీసీసీఐ ఇలా ధనిక క్రికెట్ బోర్డుగా మారడానికి కారణం అని చెప్పాలి. అయితే ఇలా వరల్డ్ క్రికెట్లో పటిష్టమైన జట్టుగా ఉన్న భారత జట్టు.. ఆట విషయంలో కూడా అదే రీతిలో హవా నడిపిస్తుంది అని చెప్పాలి. మరి ముఖ్యంగా కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇక కెప్టెన్సీ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్న తర్వాత.. భారత జట్టు మరింత దూకుడుగా ప్రత్యర్థులపై ఆదిపత్యాన్ని చెలాయిస్తోంది. ఫార్మాట్ తో సంబంధం లేకుండా అదిరిపోయే ప్రదర్శన చేస్తూ వరుస విజయాల సాధిస్తూ దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించే ర్యాంకింగ్స్ లో కూడా అటు భారత జట్టు సత్తా చాటుతుంది అని చెప్పాలి. ఏకంగా మూడు ఫార్మాట్లలో కూడా నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న జట్టుగా ఉంది భారత్. అయితే కేవలం టీమిండియా మూడు ఫార్మట్లలో నెంబర్ వన్ గా కొనసాగడమే కాదు జట్టులోని ఆటగాళ్ళు సైతం ఇలాగే ఐసిసి ర్యాంకింగ్స్ లో హవా నడిపిస్తున్నారు. t 20 ఫార్మాట్లో నెంబర్ వన్ బ్యాట్స్మెన్ గా 865 పాయింట్లతో సూర్యకుమార్ ఉండగా ఇక 692 పాయింట్లు బౌలర్ రవి బిష్ణయ్ నెంబర్ వన్ గా ఉన్నాడు. వన్డే లలో బ్యాట్స్మెన్ ర్యాంకింగ్స్ లలో 826 పాయింట్లు గిల్ టాప్ లో ఉండగా.. టెస్టుల్లో టాప్ బౌలర్గా అశ్విన్ ఆల్రౌండర్ లో టాప్ లో జడేజా ఉన్నారు. ఇలా ఐసీసీ ర్యాంకింగ్స్ లో అటు భారత జట్టుకు మాత్రమే కాదు భారత ప్లేయర్లది కూడా హవా నడుస్తుంది అని చెప్పాలి.

# తొలి టెస్టులో వార్నర్ శతక గర్జన.. పటిష్ట స్థితిలో ఆస్ట్రేలియా

స్వదేశంలో పాకిస్తాన్తో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కమిన్స్ సేన 5 వికెట్ల నష్టానికి 346 రన్స్ కొట్టింది.

పెర్త్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్లో డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్(164 : 211 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లు) తన తడాఖా చూపించాడు. పాక్ బౌలర్లను ఉతికారేసిన డేవిడ్ భాయ్ శతకంతో చెలరేగాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(41), వరల్డ్ కప్ హీరో ట్రావిస్ హెడ్(40) రాణించడంతో ఆసీస్ స్కోర్ బోర్డు మూడొందలు దాటింది. ఆట ముగిసే సమయానికి ఆల్రౌండర్ మిచెల్ మార్ష్(15 నాటౌట్), వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ(14) క్రీజులో ఉన్నారు. పాక్ బౌలర్లలో అమీర్ జమాల్ ఒక్కడే రెండు వికెట్లతో మెరిశాడు. డేవిడ్ వార్నర్(164) టాస్ గెలిచిన కమిన్స్ బ్యాటింగ్ తీసుకున్నాడు. సొంతగడ్డపై దంచికొట్టే



వార్నర్, ఖవాజా ఎప్పటిలాగే అదే పనిచేశారు. వీరిద్దరూ తొలి వికెట్కు 126 రన్స్ జోడించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని షాహీన్ ఆఫ్రిది విడదీశాడు. ఖవాజా ఔటయ్యాక.. వార్నర్ మరింత దూకుడుగా ఆడాడు. బౌండరీలు, సిక్సర్లతో పాక్ బౌలింగ్ను తుత్తునియలు చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**